RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 17 ఫిబ్రవరి 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:217

# ఏపీ సీఎం చంద్రబాబుతో మంత్రి తుమ్మల భేటీ

పునర్విభజనలో ఆంధ్రాలో కలిసిన 5 గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడానికి సహకరించాలని కోరిన మంత్రి తుమ్మల

- తిరుమలలో తెలంగాణ రాష్ట్రానికి 5 ఎకరాల స్థలం కేటాయింపుకు విజ్ఞప్తి

-ఖమ్మంలో టీటీడీ దేవస్థానం నిర్మాణానికి సహకరించండి

-తెలుగు రాష్ట్రాల మధ్య సమన్వయంతో సాగుదాం

- ఖమ్మం జిల్లా పెద్దవాగు మరమ్మత్తుల కోసం అయ్యే ఖర్చులో 85% నిధులను విడుదల చేయాలని మంత్రి అభ్యర్థన

సత్తుపల్లి కొవ్వూరు రైల్వే లైన్, పెనుబల్లి అమరావతి రైల్వే లైన్ నిర్మాణానికి కృషి చేయండి

- భద్రాచలం ముంపు బారిన పడకుండా నిర్మించిన కరకట్టకి సంబంధించి ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భాగానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరిన మంత్రి తుమ్మల.



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్‌లూమ్స్ & టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి ఖమ్మం జిల్లాకు సంబంధించిన సాగునీటి వసతులు, భక్తులు మరియు ప్రజల సౌకర్యానికి సంబంధించిన పలు కీలక విజ్ఞప్తులు చేసారు.

రాష్ట్ర పునర్విభజనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం మండలానికి ఆనుకుని ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి వివరించారు. యేటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామపంచాయతీలు భౌగోళికంగా తెలంగాణ ప్రాంతాల మధ్యలో ఉండటం వల్ల ప్రజలు పరిపాలనా పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు.

ఈ గ్రామాలు గోదావరి నది, అటవీ ప్రాంతాల మధ్య ఉండటంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంక్వేలా మారిపోయాయని, జిల్లా కేంద్రాలకు చేరుకోవడానికి ప్రజలు దాదాపు 8 గంటలు ప్రయాణించాల్సి వస్తోందని మంత్రి పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు, పన్నులు, పరిపాలనా అనుసంధానం లోపం, భద్రతా సమస్యలు వంటి అంశాలు స్థానిక గిరిజన ప్రజల జీవన విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయని వివరించారు.

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి సంబంధించిన భూభాగాల్లో కొంత భాగం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉండటం వల్ల దేవస్థానం పరిపాలనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, భక్తులకు మెరుగైన సేవలు అందించాలంటే ఈ గ్రామాల విలీనం అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఈ చర్య కీలకమని తెలిపారు.

అదే విధంగా, ఖమ్మం జిల్లాలోని పెద్దవాగు సాగునీటి ప్రాజెక్ట్ శాశ్వత మరమ్మతులు అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మొత్తం 16,000 ఎకరాలకు సాగునీరు అందుతుండగా, అందులో సుమారు 13,640 ఎకరాలు (85.25%) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, 2,360 ఎకరాలు (14.75%) తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి అని తెలిపారు.

ప్రాజెక్ట్ శాశ్వత పునరుద్ధరణకు సుమారు రూ.92.20 కోట్ల వ్యయం అంచనా వేయబడిందని, రెండు రాష్ట్రాలకు లబ్ధి చేకూరుతున్న నేపథ్యంలో ఖర్చును 85:15 నిష్పత్తిలో భరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సాగు, జీవనాధారం ఈ ప్రాజెక్ట్‌పై ఆధారపడి ఉన్నందున తక్షణ ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ పరిధిలో గోదావరి వరద రక్షణ కరకట్టలోని 3వ స్లూయిస్ వద్ద గోడ దెబ్బతిన్న విషయం కూడా మంత్రి ప్రస్తావించారు. భద్రాచలం పట్టణాన్ని వరదల నుంచి రక్షించేందుకు నిర్మించిన ఈ రక్షణ గోడలో జరిగిన ఈ నష్టం భవిష్యత్తులో భారీ ప్రమాదానికి దారితీయొచ్చని పేర్కొన్నారు. కరకట్టలోని ఆ భాగం విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లడంతో నిర్వహణలో సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు.

ఈ విషయాన్ని ఇప్పటికే తెలంగాణ ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని మంత్రి తెలిపారు. తక్షణ సాంకేతిక పరిశీలన చేసి తాత్కాలిక రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు, రెండు రాష్ట్రాల సమన్వయంతో శాశ్వత పునరుద్ధరణ చర్యలు ప్రారంభించాలని కోరారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి అవసరమైన భూమి గుర్తింపు పూర్తైందని, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పనులు ప్రారంభించేందుకు అనుమతి ఇవ్వాలని మంత్రి కోరారు. స్థానిక భక్తుల దీర్ఘకాలిక ఆశయాన్ని నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

తిరుమలలో తెలంగాణ భక్తుల కోసం ప్రత్యేక యాత్రికుల భవనం నిర్మాణానికి సుమారు 5 ఎకరాల భూమి కేటాయించాలని మంత్రి ప్రతిపాదించారు. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో వసతి కొరతను తగ్గించి భక్తులకు సౌకర్యవంతమైన దర్శన అనుభవం కల్పించేందుకు ఈ ప్రాజెక్ట్ ఉపయోగపడుతుందని తెలిపారు.

రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం పెంపొందిస్తే సాగునీరు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాలు మరియు మౌలిక వసతుల విస్తరణలో వేగవంతమైన పురోగతి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సత్తుపల్లి కొవ్వూరు రైల్వే లైన్, పెనుబల్లి అమరావతి రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ ప్రతిపాదనలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 63 మంది ఇన్స్పెక్టర్ల బదిలీ







హైదరాబాద్ ఫిబ్రవరి 16 హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న 63మంది ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ ఆదేశాలు జారీ చేశారు. ఎస్‌బిలో పనిచేస్తున్న వారిని ఎస్‌హెచ్‌ఓలుగా నియమించారు. స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న రాంబాబు, రామకృష్ణ, లక్ష్మీనారాయణ రెడ్డి, రుక్మిణీ, రాజగోపాల్ రెడ్డిని ఎస్‌హెచ్‌ఓలుగా నియమించారు. జూబ్లీహిల్స్ ఎస్‌హెచ్‌ఓగా పనిచేస్తున్న వెంకటేశ్వర్ రెడ్డిని ఎస్‌బికి బదిలీ చేసి, ఆయన స్థానంలో శ్రీనివాసులు రెడ్డిని నియమించారు.

# కొలువుదీరిన పురపాలక 'పాలకులు'

## నూతన మేయర్, చైర్మన్లకు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు



FILE PHOTO

ఖమ్మం ప్రజాబలం ప్రతినిధి: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు నూతనంగా ఎన్నికైన మేయర్, చైర్మన్లతో పాటు, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్లు , నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఈ నూతన సారథులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణాల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన మూడ్ గణేష్ (సీపీఐ), డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సిరిపురపు లలిత (కాంగ్రెస్)లకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వీరితో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లను ఆయన అభినందించారు. మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోట ధనమూర్తి, సత్తుపల్లి చైర్మన్ రెహానా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, వైరా చైర్మన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, అశ్వారావుపేట చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఏదులాపురం చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరిలకు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు తెలుపుతూ.. వారంతా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆదర్శవంతమైన పాలన అందించాలని సూచించారు. పట్టణాల్లోని ప్రతి వార్డు, డివిజన్ అభివృద్ధి చెందాలంటే కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో కూడిన పూర్తి పాలకవర్గం పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డులు, డివిజన్లలోని మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన పాలకవర్గాలు పనిచేయాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

# మేయర్ గా ఓడించేందుకు మూడు పార్టీలు కలిసి కుట్రలు కలిశాయి

బిజెపి మేయర్ ఉన్నదగ్గర రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోయినా వదిలేది లేదు

బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరిక



హైదరాబాద్ ఫిబ్రవరి 16ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత రాజకీయాలు పక్కన పెట్టాలని బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కరీంనగర్ ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే ఎన్నికల బరిలోకి దిగామని అన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, ప్రజా తీర్పును పక్కన బెట్టి కాంగ్రెస్ కుట్రలు చేసిందని విమర్శించారు. బిజెపి బలపడితే కాంగ్రెస్ భయపడుతోందని అన్నారు. కరీంనగర్ గడ్డపై బిజెపి జెండా ఎగురవేశామని, 80 ఏళ్ల కల నెరవేరిందని బండి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల వెనుక ఎన్నో కుట్రలు కుతంత్రాలు జరిగాయని, ఎన్ని చేసినా ప్రజలు ధర్మం వైపే నిలబడ్డారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీకి మాటిచ్చా.. కరీంనగర్ లో గెలిపించానని, కరీంనగర్ అభివృద్ధికి కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులనూ కలుస్తామని అన్నారు. బిజెపి మేయర్ ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోయినా వదిలేది లేదని హెచ్చరించారు. బిఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలన్నీ కలిసి సాధించింది ఏంటి? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో తాము గెలిచినా.. మేయర్ గా ఓడించేందుకు మూడు పార్టీలు కలిసి కుట్రలు కలిశాయని బండిసంజయ్ పేర్కొన్నారు.

## కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికపై వీడిన ఉత్కంఠ!

## తొలి మేయర్ గా సిపిఐ అభ్యర్థి మూడ గణేష్ నియామకం



భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 16భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొలువుదీరిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికపై వీడిన ఉత్కంఠ! భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రాజకీయ సందడి నెలకొంది. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ చరిత్రలో నూతన అధ్యాయం మొదలైంది. సోమవారం నూతనంగా ఎన్నికైన 60 మంది కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.ఇప్పటికే కాంగ్రెస్, సిపిఐ మేయర్ పీఠం చెరో రెండున్నరేళ్ల కు ఒప్పందం కుదుర్చుకుంది. కొత్తగూడెం కార్పొరేషన్ లో తొలుత రెండున్నరేళ్ల తొలి మేయర్ గా సిపిఐ అభ్యర్థి మూడ గణేష్ నియామకం జరిగింది. డిప్యూటీ మేయర్ కాంగ్రెస్ అభ్యర్థి 8వ డివిజన్ లో విజయం సాధించిన సిరిపురపు లలిత ను ఖరారు చేశారు. ఈ కీలక ఘట్టంలో పాల్గొనేందుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపి రామసాయం రఘురాం రెడ్డి, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్వయంగా రంగంలోకి దిగారు. తమ పార్టీల తరపున గెలుపొందిన అభ్యర్థులను వెంటబెట్టుకొని వారు కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకున్నారు. కూటమి అభ్యర్థుల్లో ధీమా నింపుతూ, మేయర్ పీఠాన్ని దక్కించుకునే దిశగా వ్యూహ ప్రతివ్యూహాలతో వారు ముందుకు సాగుతున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థుల గైర్హాజరు కాగా ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి కి చెందిన 8 మంది కార్పొరేటర్లు గైర్హాజరు కావడం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. వీరు కావాలనే దూరంగా ఉన్నారా లేదా ఇతర రాజకీయ సమీకరణాలు ఏవైనా ఉన్నాయా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. వీరి గైర్హాజరు మేయర్ ఎన్నిక ఫలితంపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది. ప్రమాణ స్వీకారోత్సవం నేపథ్యంలో కార్పొరేషన్ కార్యాలయం వద్ద పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. అభ్యర్థుల ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే మేయర్, డిప్యూటీ మేయర్ల ఎంపిక ప్రక్రియ మొదలుకానుంది. ప్రధాన పార్టీలన్నీ ప్రతిష్టాత్మకమైన ఈ పీఠం కోసం ప్రయత్నిస్తుండటంతో కొత్తగూడెం రాజకీయాలు వేడెక్కాయి.

ప్రజాబలం

17 ఫిబ్రవరి 2026 మంగళవారం

# స్వశక్తితో శత్రుదేశాలకు చెక్

ఆపరేషన్ సిందూర్ తర్వాత స్వశక్తి పెంచుకోవడంపై భారత్ దృష్టి పెట్టింది. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా సైన్యానికి అవసరమైన అత్యాధునిక ఆయుధాలను తయారు చేస్తోంది. ఇటీవల కేంద్రం బడ్జెట్‌ను కూడా లక్ష కోట్లు అదనంగా కేటాయించింది. మరోవైపు అత్యవసర పరిస్థితిలో విమానాలు ఎక్కడైనా దిగేందుకు వీలుగా జాతీయ రహదారులను నిర్మిస్తోంది. నరేంద్రమోదీ స్టైలే వేరు.. ఎవడికి ఎక్కడ చెక్ పెట్టాలో.. ఎవరిని ఎలా అణచివేయాలో ఆయనకు తెలిసినంత ఎవరికీ తెలియదు. దేశం కోసం ఆయన ఏమైనా చేస్తారు. దేశం ఫస్ట్ నినాదాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తారు. తనను ద్వేషించినా, ధూషించినా పట్టించుకోరు. సంపాదించాలనే యావ లేని వ్యక్తి. గతంలో చైనాకు లొంగిపోయాడని కాంగ్రెస్ మోదీపై ఆరోపణలు చేసింది. ఇక అంబానీ అదానీకి దోచి పెడుతున్నాడని ఆరోపిస్తోంది. గతంలో రఫేల్ కొనుగోలుపైనా రాద్ధాంతం చేసింది కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అంటే 2014కు ముందు ఈశాన్యరాష్ట్రం ఉగ్రవాదం, వేర్పాటువాదం, సదుపాయాల లేమి. అభివృద్ధి రాహిత్యం వంటి సమస్యలు ఉండేవి. ఇక వేర్పాటు వాదం బలంగా ఉండేది. బోడోలాండ్, మణిపూర్‌లో ఉగ్రవాద సంస్థలు పనిచేయడం జరిగేది. మోదీ వచ్చాక ఆయన దేశ సరిహద్దును ఒక వంతెనగా మార్చారు. ఆగ్నేయాసియా దేశాలకు రాకపోకలు సాగించడానికి, సంబంధాలు మెరుగుపరచడం, ఇచ్చిపుచ్చుకోవడానికి ఈశాన్య భారత్‌ను బ్రిడ్జిగా చూశారు. ఇదే సమయంలో ఈశాన్య రాష్ట్రాల్ల అభివృద్ధి పనులు చేపట్టారు. రోడ్లు, రైలు మార్గాలు నిర్మించారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న వేర్పాటు వాదం తొలిపోయేలా చేశారు. ఇక మన దేశంలో మనపైనే బాంబులు కురిపించిన ప్రాంతం..సియాచెన్? కశ్మీర్‌కు 2 వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న ద్వీపం. గతంలో దీనిపై చైనా ఆధిపత్యం చెలాయించింది. బెదిరిస్తూ.. వాడుకుంది. మోజాంబిక్ ఛానల్‌కు కీలకమైన సియాచెల్స్‌లో ఇప్పుడు మోదీ చక్రం తిప్పబోతున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సియాచెన్‌కు 175 మిలియన్ డాలర్ల ఆర్థికసాయం ప్రకటించారు. అక్కడ నావీ బేస్ ఏర్పాటు చేయబోతున్నారు.భారత్ ఆర్థికసాయంతో గృహ నిర్మాణం, ఉపాధి శిక్షణ కార్యక్రమాలు ఉన్నాయి. మోజాంబిక్ ఛానెల్ వైపు చైనా షిప్పింగ్ రాకపోకలను గమనించేలా భారత నేవీ బేస్ ఏర్పాటు అవుతుంది. గతంలో చైనా బెదిరింపులు విఫలమైన నేపథ్యంలో ఈ అడుగు వ్యూహాత్మకం.చైనా భారత చుట్టూ నౌకల మోహర్ వేస్తుంటే, సియాచెన్ బేస్ దాని ఆధిపత్యాన్ని ఎదుర్కొంటుంది. ఇది హిందూ మహాసముద్రంలో భారత పత్రిక స్థిరపడుతుందన్న సంకేతం. మోదీ దీర్ఘకాలిక దృష్టితో ఆర్థిక సహాయం ద్వారా మిత్రత్వాలు పెంచుకుంటూ, రక్షణ ప్రాంగణాన్ని బలోపేతం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇండో?పసిఫిక్ ప్రాంతంలో భారత ఆధిపత్యం పెరుగుతుందిమూడేళ్ల క్రితం ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించిన రహదారులపై విమానాల ల్యాండింగ్ విజయవంతంగా నిర్వహించింది. తాజాగా భారత వైమానిక దళం (ఐఏఎఫ్) అస్సాం మొరాన్‌లో ఎన్‌హెచ్ ?127పై యుద్ధ విమానాల ల్యాండింగ్ ట్రయల్స్ విజయవంతం చేసింది. ఈశాన్య భారతదేశంలో మొదటి ఈఎల్ఎఫ్‌గా, సుఖోయ్, రాఫెల్ వంటి యుద్ధ విమానాలు ఇక్కడ నిలిచే సామర్థ్యం ప్రదర్శించాయి. ఇది దేశ రక్షణ వ్యవస్థకు కీలకం.యుద్ధ సమయంలో ఎయిర్‌స్ట్రిప్‌లు దెబ్బతిన్నప్పుడు హైవేలను రన్‌వేలుగా దిగడానికి వీలుగా నిర్మించారు. అస్సాం 4.2 కి.మీ. భాగం 4?లేన్ రూపంలో నిర్మించారు. ప్రభుత్వ భవనాలు, సైనిక కార్యకలాపాలకు ఉపయోగపడుతుంది. ప్రధాని మోదీ నేరుగా హైవేపై ల్యాండ్ చేసి ప్రారంభించనున్నారు.ఈశాన్య రాజకీయ, వ్యూహాత్మక కేంద్రం. చైనా, మయన్మార్ సరిహద్దుల సమీపంలో ఈ ఈఎల్ఎఫ్ యుద్ధ సామర్థ్యాన్ని పెంచుతుంది. విపత్తు సమయంలో రిలీఫ్ పనులకు కూడా ఉపయోగపడుతుంది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆధునికీకరణలో ఇదో మైలురాయి.భారతదేశంలో 10కిపైగా ఈఎల్ఎఫ్‌లు రానున్నాయి. ఈశాన్యలో మొదటిది మొరాన్. స్వదేశీ టెక్నాలజీతో అభివృద్ధి చేసి ఆత్మనిర్భర్ భారత్‌కు దోహదపడుతుంది. చైనా ప్రపంచ బౌద్ధులను తన వలయంలోకి తీసుకునే ప్రయత్నం చేస్తోంది. మోదీ దీనికి సమర్థవంతమైన సమాధానం ఇచ్చారు. ఈశాన్యాన్ని గ్లోబల్ బౌద్ధ టూరిజం కేంద్రంగా మార్చి, థాయ్‌లాండ్, వియత్నాం వంటి దేశాలతో భాగస్వామ్యం పెంచారు. రహదారుల అభివృద్ధి, పర్యాటక ఆహ్వానం ద్వారా ఆర్థిక ఉత్తేజనం, భద్రతా స్థిరత్వం సాధించారు.మోదీ చదరంగం ఈశాన్యాన్ని సమస్యా ప్రాంతం నుంచి అవకాశ కేంద్రంగా మార్చింది. టూరిజం ఆదాయం, ఉపాధి అవకాశాలు, అంతర్జాతీయ సంబంధాలు బలపడటం ద్వారా దేశ ఐక్యత బలపడింది. ఇది కేవలం ప్రాంతీయ మార్పు కాదు గ్లోబల్ డిప్లొమసీలో భారత్ ఆధిక్యానికి ముఖ్య రక్షణ.రఫేల్, సుఖోయ్ వంటి భారీ విమానాలకు సరిపోతుంది. ఈ నిర్మిణంతో పొరుగున ఉన్న చైనా, బంగ్లాదేశ్‌తో యుద్ధం వస్తే ఇక్కడి నుంచే యుద్ధ విమానాలను పంపే అవకాశం కూడా ఉంటుంది. దీంతో శత్రుదేశాల్లో వణుకు మొదలైంది.

# సదాశివపేటలో కొలువుదీరిన నూతన పాలకవర్గం..



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సదాశివపేట/ మున్సిపల్ కౌన్సిల్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సరం సోమవారం నాడు అట్టహాసంగా జరిగింది. ఇటీవల జరిగిన పురపాలక ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లు సోమవారం నాడు తమ పదవీ బాధ్యతలను స్వీకరించారు,సదాశివపేట మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం రాజకీయ కోలాహలంతో సందడిగా మారింది. ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాల్‌లో ఎన్నికైన 18 మంది కౌన్సిలర్లతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు,ప్రమాణ స్వీకారంలో కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు పాల్గొన్నారు,కాంగ్రెస్ అత్యధికంగా 17 స్థానాల్లో విజయం సాధించి ఏకైక అతిపెద్ద పార్టీగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ పీఠాలు కైవసం చేసుకున్నారు,ఈ సమావేశంలో శ్రీమతి మునిపల్లి అంజమ్మ,వార్డు నం.20, సదాశివపేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.
శ్రీమతి హెచ్. రేణుక వార్డు నం. 03, సదాశివపేట మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.ఈ ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన సర్క్యులర్ జారీ చేశారు.

# కొహిర్ మున్సిపల్‌లో కాంగ్రెస్ ఘన విజయం -- కీలక పాత్రలో ఎండీ.బాబా ఫసియుద్దిన్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**కొహిర్/మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించింది. చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కాంగ్రెస్ ఖాతాలోకి రావడంలో ఎండీ. బాబా ఫసియుద్దిన్ (మాజీ కార్పొరేటర్, బొరబండ -- మాజీ డిప్యూటీ మేయర్ ) కీలక పాత్ర పోషించారు.పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ఆయన చేసిన అచంచల కృషి, కఠిన శ్రమ ఈ విజయానికి ప్రధాన కారణమైంది.
ఎన్నికల ప్రచారంలో సమర్థవంతమైన వ్యూహాలు అమలు చేసి, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడంలో ఆయన నాయకత్వం విశేషంగా నిలిచింది. ఫలితంగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందగా, పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.ప్రమాణ స్వీకారం అనంతరం ఛైర్‌పర్సన్ మ్యాతరి ఆశోక్,వైస్ ఛైర్‌పర్సన్ అద్నాన్ జావీద్, వార్డ్ కౌన్సిలర్లు ఎండీ. బాబా ఫసియుద్దిన్‌ను అభినందించి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆయన నాయకత్వం కొహిర్ ప్రజల అభివృద్ధికి మరింత తోడ్పడాలని ఆకాంక్షించారు.

# మీ ఇంటి బాధ్యతలాగా భావించండి...

**మీ ఇంటి బాధ్యతలు ఎలా నెరవేరుస్తారో మున్సిపాలిటీ లోని ప్రజలను కుటుంబంలా బావించి పని చేయండి**

**నా మాట ను విశ్వసించి స్పష్టమైన మెజారిటీతో కాంగ్రెస్ కౌన్సిలర్ లను గెలిపించిన సంగారెడ్డి, సదాశివపేట పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు**

**టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంగారెడ్డి,సదాశివపేట నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా నూతన పా దిశ నిర్దేశం చేసిన
టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి ( జగ్గారెడ్డి) జగ్గారెడ్డి మాట్లాడుతూ మీకు తెలియకుండా తప్పులు జరిగే అవకాశం ఉంది అలాంటి తప్పులకు ఎలాంటి అవకాశం ఇవ్వకండి,ఇళ్ల నిర్మాణం చేసేటప్పుడు మీ పేరు చెప్పి ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే మీకే చెడ్డ పేరు వస్తుంది ఈ విషయం లో అప్రమత్తంగా ఉండండి త్వరలోనే సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన వార్డుకు రూ.8 కోట్లు మంజూరు చేయిస్తాను నాలుగు నెలల్లోగా పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చేలా ఏర్పాట్లు ఓడినా అభ్యర్థులు సైతం నా దృష్టిలో ఆ వార్డులకు అనధికార కౌన్సిలర్ లే కాంగ్రెస్ అభ్యర్థులు గెలవని వార్డుల్లో ప్రతీ అభివృద్ధి పని వారి కనుసన్నులలోనే జరుగుతుంది ప్రతీ ఎన్నికల్లో సంగారెడ్డి పట్టణ ప్రజలు నాకు అండగా నిలిచారు నా మాటను సంగారెడ్డి, సదాశివపేట ప్రజలు విశ్వసించారు జగ్గారెడ్డి ని కలిసిన సంగారెడ్డి మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్స్ రామ్ మందిర్ ఇంట్లో నూతన కాంగ్రెస్ కౌన్సిలర్ల తో సమావేశం అయిన జగ్గారెడ్డి సంగారెడ్డి టౌన్ లో 38 వార్డుల ప్రజలతో గంజ్ మైదాన్ లో 10 వేల మందితో సభ నిర్వహించాం అందులో ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించు కొం డి, మీరు



గెలిపించుకున్న వార్డులో 8 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తానని చెప్పడం జరిగింది,38 వార్డులకు 22 వార్డుల్లో గెలిపించారు. ఆ వార్డు ప్రజలకు నేను నిర్మల కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను
నా మాట నిలబెట్టు కుంటాను
22 కు మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కలిసి వచ్చారు. మొత్తం 24 మంది అయ్యారు నా మాట ను విశ్వసించి సంగారెడ్డి ప్రజలు గెలిపించారు, సంగారెడ్డి ,సదాశివపేట లో క్లియర్ మెజారిటి ఇచ్చారు,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి, ఇంచారి మంత్రి వివేక్ గారికి ధన్యవాములు సదాశివపేట లో సైతం 26 మంది గెలిపించాలని సభ నిర్వహించాం అక్కడ 16 మంది నీ గెలిపించారు. సదాశివపేట ప్రజలకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లా డి. అక్కడ కూడా నేను ఇచ్చిన హామీ మేరకు నిధులు తీసుకువస్తాను ఈ రెండు మున్సిపాలిటీ ల విజయం లో కీలక పాత్ర పోషించిన నియోజకవర్గ కన్వీనర్ ఆంజనేయులు, టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభు గౌడ్, బొంగుల రవి, షఫీ హఫీజ్ లతో పాటు ఇంచార్జి లుగా వ్యవహరించిన అందరికీ నా ధన్యవాదాలు. ఓడిపోయిన వార్డుల్లో ఆ ప్రాంత ప్రజలే అర్థం చేసుకోవాలి కాంగ్రెస్ గెలిచిన వార్డులో 8 కోట్ల తో అభివృద్ధి చేస్తానని పదే పదే చెప్పిన మీరు కాంగ్రెస్ ఆభ్యర్తులను గెలిపించాలేదు,ఆ వార్డుల అభివృద్ధి అనేది నా బాధ్యత కాదు ఇందులో నా తప్పిదం లేదు ఓడిపోయిన వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల లే అనధికారికంగా నాకు కౌన్సిలర్ లు ప్రతీ స్పెషల్ ఫండ్ కేటాయింపు లో ఓడిన కౌన్సిలర్ అభ్యర్థులకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది చైర్మెన్, వైస్ చైర్మన్ లు మీ అందరికీ జవాబుదారీగా ఉంటారు, నేను చాలా సంవత్సరాల తర్వాత ఈ మున్సిపల్ ఎన్నికల ల్లో క్రియాశీలకంగా పనిచేశాను,కౌన్సిలర్ లు, పాలకమండలి ఒక కుటుంబం మాదిరిగా ప్రజల అవసరాలు తీర్చాలి ఉదయం 11 గంటల కల్లా మున్సిపల్ కార్యాలయం లో బందుబాటులో ఉండాలి. ప్రజలకు సేవ చేయాలి హామీ ఇచ్చిన మేరకు ప్లాట్లు ఇస్తాను. ఇంకో నాలుగు నెలల సమయం పడుతుంది,ఇంకో రెండు నెలలో సీఎం రేవంత్ రెడ్డ ని సంగారెడ్డి కి తీసుకువచ్చి, సంగారెడ్డి , సదాశివపేట అభ్యర్థులతో మీటింగ్ చేపిస్తాను,కావాల్సిన నిధులు మంజూరు చేయిస్తాను గతం లో కొంతమంది కౌన్సిలర్ లు కొన్ని తప్పిదాలు చేశారు. చెడ్డ పేరు తెచ్చుకున్నారు,కొత్త గా ఇల్లు నిర్మించేవా రి పై మున్సిపల్ సిబ్బంది వేధింపులను కట్టడి చేయాలి మీ కుటు బాలపై ఎలాగైతే శ్రద్ద పెడతారో.. అలాగే మీ మీ వార్డుల పై దృష్టి పెట్టండి సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ లను గెలిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు బహుమతి గా ఇచ్చాం. ఇక ఈ మున్సిపాలిటీ లను అభివృద్ధి చేసే బాధ్యత ముఖ్యమంత్రి ది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వచ్చిన ఉచిత బస్సు, ఉచిత గృహ విద్యుత్, సన్న బియ్యం లాంటి పథకాల ప్రభావం ఈ మున్సిపల్ ఎన్నిక ల్లో అభ్యర్థుల విజయానికి దోహద పడింది సింగిల్ మెజారిటీ తో మీరు రెండు మున్సిపాల్టీ లను కట్టబెట్టినందుకు మరొకసారి సంగారెడ్డి, సదాశివపేట ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

# సంగారెడ్డిలో ప్రశాంతంగా మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ స్వీకారాలు...

## తొమ్మిది మున్సిపాలిటీల చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక పూర్తి

## సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన అధీకృత అధికారులు

## జహీరాబాద్, ఇంద్రేశం చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక రేపటికి వాయిదా




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంగారెడ్డి జిల్లాలోని 11 మున్సిపాలిటీలకు ప్రత్యేక సమావేశాలు ప్రశాంతంగా ముగిశాయి. నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం,చైర్ పర్సన్ , వైస్ చైర్ పర్సన్ ఎన్నిక కోసం నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశాలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య మార్గ నిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు,సంగారెడ్డి మున్సిపల్ ప్రత్యేక సమావేశం అదీకృత అధికారి జడ్పీ సీఈవో జానకి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది,రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఉదయం 11 గంటలకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ప్రత్యేక సమావేశాలు ప్రారంభమయ్యాయి,ఆయా పార్టీల సభ్యులు సమావేశ మందిరాలలోకి చేరుకోగా, తెలుగు అక్షరమాలను అనుసరిస్తూ వరుస క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో అధీకృత అధికారులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు,ఎన్నికల ప్రక్రియ మొత్తం నిబంధనల మేరకు, పారదర్శకంగా పూర్తయ్యింది,జిల్లాలోని సంగారెడ్డి, సదాశివపేట, అందోల్ --జోగిపేట్, కోహిర్, నారాయణఖేడ్, ఇస్నాపూర్, గుమ్మడిదల గడ్డపోతారం, జిన్నారం మున్సిపాలిటీలలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు సజావుగా పూర్తయ్యాయి. అయితే జహీరాబాద్, ఇంద్రేశం మున్సిపాలిటీలలో సరిపడా కోరం లేనందున ఆయా మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు మంగళవారానికి వాయిదా పడ్డాయి,మున్సిపల్ కమిషనర్లు, అదీకృత అధికారుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది. ఉదయం 11 గంటలకు మొదటగా వార్డు సభ్యులుగా ఎన్నికైన సభ్యులందరికీ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు సరి పడు కోరం ఉందని నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు.చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించి, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లను అధికారికంగా ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. మున్సిపాలిటీ వారీగా చైర్మన్, వైస్ చైర్మన్‌ల వివరాలు:

ఆందోల్- జోగిపేట్ మున్సిపల్ చైర్మన్ గా సోమ్మిరెడ్డి గారి కృష్ణారెడ్డి,(కాంగ్రెస్) వైస్ చైర్మన్ గా ఆకుల సత్యనారాయణ(కాంగ్రెస్),

గడ్డపోతారం
చైర్ పర్సన్ గా శ్రీమతి గద్దె సుష్మ,(బీఆర్ఎస్)
వైస్ చైర్మన్ గా లక్ష్మ గోని మహేందర్ గౌడ్ (బీఆర్ఎస్)

గుమ్మడిదల
చైర్మన్ చిన్న పాపాని కుమార్ గౌడ్ (బీఆర్ఎస్)
వైస్ చైర్ పర్సన్ గా శ్రీమతి చిమ్ముల సంధ్య(బీఆర్ఎస్)

ఇస్నాపూర్
చైర్ పర్సన్ గా శ్రీమతి మోతే సుమలత (బీఆర్ఎస్)
వైస్ చైర్ పర్సన్ గా శ్రీమతి పట్లోళ్ల మాధవి (కాంగ్రెస్)

జిన్నారం
చైర్మన్ గా నక్కిర్తి యాట జనార్ధన్ (బీఆర్ఎస్)
వైస్ చైర్మన్ గా వంగెట్టి ప్రతాప్ రెడ్డి (బీజేపీ)

కోహిర్
చైర్మన్గా ఎం. అశోక్ (కాంగ్రెస్)
వైస్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ హన్నన్ జావిద్ (కాంగ్రెస్)

నారాయణఖేడ్
చైర్మన్గా నగేష్ కుమార్ షట్కార్(కాంగ్రెస్)
వైస్ చైర్మన్ గా దారం శంకర్ (కాంగ్రెస్)

సదాశివపేట్
మున్సిపల్ చైర్ పర్సన్ గా శ్రీమతి మునిపల్లి అంజమ్మ(కాంగ్రెస్)
వైస్ చైర్మన్ గా శ్రీమతి హెచ్. రేణుక (కాంగ్రెస్)

సంగారెడ్డి
చైర్ పర్సన్ గా శ్రీమతి కూన వనిత కాంగ్రెస్
వైస్ చైర్మన్ గా షేక్ షఫీ అహ్మద్ (కాంగ్రెస్)

ఎన్నికయ్యారు,ఇంద్రేశం, జహీరాబాద్ మున్సిపాలిటీలలో కోరం లేకపోవడంతో ఎన్నిక రేపటికి(17.02.2026) వాయిదా పడింది, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికను పురస్కరించుకొని అన్ని మున్సిపల్ కార్యాలయాల వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆక్రమణలకు తోడైన ఫైర్ ఫిర్యాదులు

## హైడ్రా ప్రజావాణికి 59 వినతులు







**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** చెరువులు, నాలాలు, రహదారులు, పార్కులు, ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల కబ్జాలపై హైడ్రా ప్రజావాణికి ప్రతి సోమవారం వచ్చే ఫిర్యాదులకు అగ్ని ప్రమాదాలకు సంబంధించినవి కూడా తోడయ్యాయి. నివాసాలకు చేరువలో ప్లాస్టిక్, స్క్రాప్ దుకాణాలున్నాయని, పైన వసతి గృహాలు.. కిందన హోటళ్లు నిర్వహిస్తున్నారని, సెల్లార్లలో అగ్ని ప్రమాదానికి ఆస్కారం ఉండే వస్తువులను నిలువ చేస్తున్నారని పలువురు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వెంటనే తనిఖీలు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని హైడ్రాను కోరారు. వీటికి తోడు పలు కాలనీల్లో పార్కులు, రహదారులు కబ్జాకుగురయ్యయనే ఫిర్యాదులు కూడా అందాయి. సోమవారం ప్రజావాణికి వచ్చిన 59 ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేరుగా పరిశీలించి పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.

ఫిర్యాదులు ఇలా..

వస్త్ర దుకాణదారులు, ఫర్నీచర్ షాపుల వారే కాదు.. నివాస ప్రాంతాల మధ్య వాణిజ్య కార్యకాలాపాలు నిర్వహిస్తున్న భవనాలు కూడా అగ్ని ప్రమాదానికి ఆస్కారంగా ఉన్నాయని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు44లో నివాసం ఉన్న వారు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆక్సిజన్ సిలిండర్లు సెల్లార్లో నిలువ ఉంచుతున్నారని.. వెంటనే తనిఖీలు చేసి ఖాళీ చేయించాలని విజ్ఞప్తి చేశారు.

మాధాపూర్ ప్రాంతంలో పైన హాస్టళ్లు నిర్వహించి.. గ్రౌండ్ ఫ్లోర్‌లో హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్‌సెంటర్లు, క్యాంటీన్లు నడుపుతున్నారని.. .. ప్రమాదం జరిగితే ఆ నష్టాన్ని ఊహించడం కష్టమని అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వెంటనే తనిఖీలు చేసి అగ్ని ప్రమాద నివారణకు సంబంధించిన నిబంధనలు పాటిస్తున్నారో లేదో చూడాలని కోరారు.

సంగారెడ్డి జిల్లా రామచంద్రాపూరం డివిజన్ శ్రీనివాస నగర్‌లో హనుమాన్ టెంపుల్‌కు ఆనుకుని ప్రజావసరాలకు ఉద్దేశించిన ప్రభుత్వ స్థలాన్ని కుల సంఘాల కార్యాలయాలు పేరిట కబ్జాలు చేస్తున్నారని.. అడ్డుకుంటే తమపై దాడి చేస్తున్నారని అక్కడి నివాసితులు ఫిర్యాదు చేశారు. వెంటనే హైడ్రా క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆ స్థలాన్ని కాపాడాలని కోరారు.

శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని రాజరాజేశ్వరి నగర్‌లోని పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు, రహదారులు ఆక్రమణకు గురయ్యాయని అక్కడి నివాసితులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఇందులో 3600ల గజాల పాఠశాల స్థలం, కాలేజీకి ఉద్దేశించిన స్థలం 4 ఎకరాలు, కమ్యూనిటీ హాల్ కోసం 2181 గజాలు, పార్కుల్యాండ్ 4387 గజాల స్థలాలు కబ్జాలకు గురౌతున్నాయని వెంటనే వీటిని రక్షించాలని కోరారు.

# 14వ వార్డు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా...

## కౌన్సిలర్ ఉల్లిగడ్డల ఉమారాణి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సదాశివపేట/ మున్సిపల్ కౌన్సిల్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సరంలో 14వ వార్డు బీజేపీ ఏకైక అభ్యర్థి ఉల్లిగడ్డల ఉమారాణి సదాశివపేట మున్సిపల్ కౌన్సిల్ సభ్యురాలుగా ప్రమాణ స్వీకారం చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ 14వ వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తా, తనపై నమ్మకం ఉంచి కౌన్సిల్ కు పంపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు అని అన్నారు.

# విదేశీ మహిళపై అత్యాచారం.. ముగ్గురు నిందితులకు న్యాయస్థానం మరణశిక్ష





బెంగళూరు ఫిబ్రవరి 16 : విదేశీ మహిళపై అత్యాచారం కేసులో కర్ణాటక కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో ముగ్గురు నిందితులకు న్యాయస్థానం మరణశిక్ష విధించింది. ప్రపంచ వారసత్వ ప్రదేశమైన హంపి సమీపంలో గతేడాది మార్చి 6న జరిగిన ఇజ్రాయెల్ మహిళపై అత్యాచారం, అమెరికన్ పర్యాటకుడి హత్య కేసులో ముగ్గురు దోషులకు కర్ణాటకలోని గంగావతి కోర్టు మరణశిక్ష విధిస్తూ తీర్పు ప్రకటించింది. ఫిబ్రవరి 6న, మొదటి అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు.. మల్లేష్ అలియాస్ హండిమాల్, సాయి, శరణప్ప అనే ముగ్గురు నిందితులను దోషులుగా నిర్ధారించింది. ఫిబ్రవరి 16న శిక్షను ప్రకటిస్తూ.. న్యాయమూర్తి సదానంద నాగప్ప నాయక్ ముగ్గురు దోషులకు మరణశిక్ష విధించారు.

# రాష్ట్రవ్యాప్తంగా పలు కారణాల వల్ల 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా



హైదరాబాద్ ఫిబ్రవరి 16 ;రాష్ట్రవ్యాప్తంగా పలు కారణాల వల్ల 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా పడింది. ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నాకల్, జనగాం,తొర్రూర్‌లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎన్నికను అధికారులు వాయిదా వేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తొర్రూరులో 16 వార్డులు ఉండగా బిఆర్ఎస్ - 9, కాంగ్రెస్ -7 గెలుచుకున్నాయి. దీంతో ఎక్స్ అఫీషియో ఓట్లు కీలకంగా మారాయి. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎంపీ కడియం కావ్య, ఎంఎల్ఎ యశస్వినిరెడ్డి తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఎక్స్‌అఫీషియో ఓట్లతో బలాబలాలు సమానమయ్యాయి. ఈ నేపథ్యంలో కడియం కావ్య ఓటుపై అభ్యంతరం చేస్తూ బిఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు.

# ఎమ్మెల్యేలకు సీఎం స్వీట్ వార్నింగ్



విజయవాడ, ఫిబ్రవరి 16 సెంబ్లీలో మీడియాతో చిట్ చాట్ లో పలు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. కీలక వ్యాఖ్యలు చేశారు చంద్రబాబు. పార్టీ ఎమ్మెల్యేలకు చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. మారకపోతే మీకే నష్టం అని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్ లో ఇచ్చే నివేదిక ద్వారా వారిని వారికి అద్దంలో చూపిస్తున్నా అని చెప్పారు. 95-96 మాదిరిగానే ఈసారి నిక్కచ్చిగా ఉంటానని చంద్రబాబు స్పష్టం చేశారు. మొత్తం 9 పేరా మీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నా అని తెలిపారు. వారికి తెలియని ఇంకొన్ని పేరా మీటర్లు కూడా తన దగ్గర ఉన్నాయన్నారుసిఎం చంద్రబాబు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేసారు. ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్ ప్రవేశపెట్టామన్నారు. వైసీపీ విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని, ఇబ్బందులు అధిగమించిన ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో సమస్యలు అయితే మాత్రం ఇంకా చాలా ఉన్నాయి.. ఆదాయం తక్కువ ? ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చిందన్నారు. కేంద్రం సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం.. వ్యవసాయం నుంచి ఎక్కువ ఆదాయం రావాలని ఆకాంక్షించారు. సేవా రంగంలోనూ ఆదాయం మరింత పెరగాలి.. ఒంగోలు పాలకు, అనంతపురం పండుకు ఎంతో డిమాండ్ ఉందని తెలిపారు. ఈ రెండింటి రుచి మరెక్కడా రాదు.. రెండు మూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. అప్పటికి పూర్తిగా గాడిలో పడతాం.. రెండు మూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుందని పేర్కొన్నారు. అమరావతి రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నామని పేర్కొన్నారు. ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్ వల్ల యాక్సిస్ మరింత పెరుగుతుందన్నారు సిఎం.రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే.. హార్టికల్చర్ హబ్ కు రూ. 30 వేల కోట్లు కేటాయించడం బాగుందని తెలిపారు. రాయలసీమలో ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరికేది కాదన్న ఆయన.. పశుగ్రాసం, నీళ్లను రైళ్లలో తరలించిన సందర్భాలు ఉన్నాయన్నారు. 2014 ? 19 మధ్య కూడా రైన్ గన్స్ తో పంటలు కాపాడే పరిస్థితి ఉండేది..అప్పుడే హంద్రీనీవాను సీరియస్గా తీసుకున్నామని, దేశంలోనే నాణ్యమైన పండ్లు రాయలసీమ నుంచి వస్తున్నాయి.. రాయలసీమలో పండే దానిమ్మకు మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు.ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్లో ఇచ్చే నివేదిక వారి పని తీరుకు నిలువుటద్దమని తెలిపారు. నేను గతంలో ఉన్నట్లే నిక్కచ్చిగానే ఉంటా.. మారకపోతే వాళ్లకే నష్టమని హెచ్చరించారు. మొత్తం తొమ్మిది పేరా మీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నానని.. వారికి తెలియని ఇంకొన్ని పేరా మీటర్లు కూడా నావద్ద ఉన్నాయన్నారు. లోకేష్ తన పని తాను చేస్తున్నాడు.. నా పని నేను చేస్తున్నా అని.. నేతలతో మానవీయ సంబంధం, మోటివేషన్ భయం ? భక్తిలా ఉండాలంటూ చెప్పుకొచ్చారు.

# వల్లభనేని వంశీకి షాక్



విజయవాడ, ఫిబ్రవరి 16 గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ రాజకీయ భవిష్యత్తు విషయంలో ఇప్పుడు ఆసక్తి నెలకొంది. 2019లో పార్టీ మారిన ఆయన.. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ విషయంలో అనుసరించిన వైఖరి ఇప్పుడు ఆయనకు ఇబ్బందులు తెచ్చిపెడుతుంది అనే మాట వాస్తవం. ఇక ప్రస్తుతం వైసీపీలో ఉన్న వల్లభనేని వంశీ మోహన్.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అనే దానికి సంబంధించి స్పష్టత రావటం లేదు. జైలు నుంచి విడుదలైన తర్వాత, ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసిన వంశీ, మళ్లీ వెనక్కు తగ్గినట్లుగానే కనబడుతోంది.అయితే గ్రామాల్లో ఆయనకు కొంత ఫాలోయింగ్ ఉండటంతో, వంశీ ప్రజల్లోకి వెళ్లాలని ఆ పార్టీ అధిష్టానం కూడా కోరుతున్నప్పటికీ వంశీ దూకుడు ప్రదర్శించడం లేదు. కేసులు భయం కారణంగా వంశీ వెనక్కు తగ్గుతున్నట్లుగా స్పష్టంగా అర్థం అవుతుంది. వచ్చే ఎన్నికల నాటికి గన్నవరం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలి అంటే.. కచ్చితంగా వంశీ ప్రజల్లోకి రావాలని, ఆ పార్టీ కార్యకర్తలు కూడా కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తనకు అనుకూలంగా మార్చుకోవాల్సిన అవసరం కూడా వంశీ పై ఉంది.అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే పై వచ్చే ఆరోపణల విషయంలో, కూడా వంశీ కాస్త దూకుడు ప్రదర్శించాలని ఆ పార్టీ నాయకత్వం కోరుతోంది. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వంశీ బయటకు రావడానికి ఇష్టపడటం లేదు. దీనితో గన్నవరం నియోజకవర్గంలో, ఇన్చార్జిను మార్చాలనే ఆలోచనలో కూడా పార్టీ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే పూర్తిస్థాయిలో కసరత్తు కూడా చేశారని, అయితే ఒకరిద్దరి నేతలు అధినేత వైఎస్ జగన్ వద్ద నియోజకవర్గ పరిస్థితిని ప్రస్తావించడంతోనే వెనక్కు తగ్గినట్లుగా తెలుస్తోంది.వంశీ అరెస్టు విషయంలో గ్రామాల్లో కొంత సానుభూతి ఉంది అనే ప్రచారం కూడా ఉంది. దీనిని వంశీ వాడుకునే ప్రయత్నం కొంత చేసినప్పటికీ ఆ తర్వాత పరిస్థితులు సహకరించకపోవడంతో మళ్లీ సైలెంట్ అయిపోయారు. ఇక నియోజకవర్గంలో నాయకత్వాన్ని మారిస్తే, భవిష్యత్తులో సమస్యలు వచ్చే అవకాశం ఉందని అధిష్టానానికి ఇప్పటికే కొంతమంది చెప్పినట్లుగా వైసిపి వర్గాలు అంటున్నాయి. అందుకే వంశీ విషయంలో అధిష్టానం ఏ నిర్ణయం తీసుకోలేని పరిస్థితిలో ఉందని సమాచారం.

# పోటీ చేయాలంటున్న కేడర్...

నెల్లూరు, ఫిబ్రవరి 16 తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రధాన ప్రతిపక్షాల తీరు మాత్రం భిన్నంగా కనిపిస్తోంది. తెలంగాణలో అధికారాన్ని కోల్పోయినప్పటికీ, బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో గట్టి పోటీనిస్తోంది. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ, అనేక మున్సిపాలిటీలు , వార్డుల్లో గులాబీ జెండా రెపరెపలాడింది. రాజకీయాల్లో అధికారం కోల్పోయిన వెంటనే చేతులెత్తేయకుండా, ఉనికిని చాటుకోవడంలో బీఆర్ఎస్ విజయవంతమైందని విశ్లేషకులు భావిస్తున్నారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. సుమారు 730కి పైగా వార్డులను కైవసం చేసుకోవడమే కాకుండా, 15 మున్సిపాలిటీల్లో స్పష్టమైన మెజారిటీ సాధించి, మరో 30 చోట్ల అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. కేటీఆర్ , హరీష్ రావు వంటి నేతలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ క్యాడర్‌ను ఉత్తేజపరచడం పార్టీకి ప్లస్ పాయింట్ అయింది. అధికార పక్షం ప్రలోభాలను ఒత్తిళ్లను తట్టుకుని బీఆర్ఎస్ నిలబడటం చూస్తుంటే, ఆ పార్టీ ఇంకా తన పట్టును పూర్తిగా కోల్పోలేదని అర్థమవుతోంది.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది. వచ్చే నెలలో సర్పంచ్ , మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయన్న ప్రచారం ఉన్నప్పటికీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆ స్థాయి సన్నాహాలు కనిపించడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత అనేక మంది కీలక నేతలు పార్టీని వీడటం , మౌనంగా ఉండిపోవడం జగన్ మోహన్ రెడ్డికి అతిపెద్ద సవాల్‌గా మారింది. ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని, ఓట్ల తొలగింపు జరుగుతోందని ఆరోపిస్తున్న వైసీపీ నేతలు.. ఎన్నికలను బహిష్కరించాలనే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కొన్ని ఎన్నికలను బహిష్కరించిన వైసీపీ, ఇప్పుడు స్థానిక పోరుకు కూడా దూరంగా ఉంటే అది ఆత్మహత్య సదృశమే అవుతుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంలో వైసీపీ కూడా బీఆర్ఎస్ నుండి స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉంది. ఎన్నికల నుంచి తప్పుకోవడం వల్ల ప్రత్యర్థులకు ఏకగ్రీవ విజయాలను కట్టబెట్టినట్లవుతుంది. మిగిలి ఉన్న కేడర్ కూడా ఇతర పార్టీల వైపు చూసే అవకాశం ఉంది. ఏపీలో వైసీపీ నేతల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. మాజీ మంత్రులు , ఎమ్మెల్యేలు స్థానిక ఎన్నికల బాధ్యతను తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఎదురయ్యే ఇబ్బందులను ఎదుర్కోలేమనే భయం కొందరిలో ఉంటే, భవిష్యత్తుపై నమ్మకం లేక మరికొందరు మౌనంగా ఉన్నారు. ఇదే సమయంలో తెలంగాణలో బీఆర్ఎస్ నాయకత్వం తమ అభ్యర్థులకు అండగా నిలబడి, చట్టపరమైన , రాజకీయ పోరాటాలు చేస్తోంది. ఈ విధమైన ధైర్యం వైసీపీ అధినాయకత్వం ప్రదర్శించకపోతే, స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీ మరింత బలహీనపడే ప్రమాదం ఉంది.ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి పునాదుల వంటివి. అక్కడ బలపడితేనే వచ్చే సార్వత్రిక ఎన్నికలకు దారులు సుగమం అవుతాయి. బీఆర్ఎస్ పార్టీ ఈ సత్యాన్ని గ్రహించి పోరాడుతోంది. వైసీపీ కూడా బహిష్కరణలు, ఆరోపణలకే పరిమితం కాకుండా, తమకున్న 40 శాతం ఓటు బ్యాంకును కాపాడుకోవాలంటే ఎన్నికల బరిలో నిలవక తప్పదన్న అంచనా

## క్యాతనపల్లి కౌన్సిలర్ల క్యాంపు పై కాంగ్రెస్ నేతల దాడి

భద్రాచలంలోని నందిని హోటల్లో క్యాంపులో ఉన్న మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్, సీపీఐ కౌన్సిలర్ల క్యాంపు శిబిరానికి పోలీసులు వచ్చారు. వారితో పాటు కాంగ్రెస్ నేతలు రావడంతో వివాదం మొదలయింది. దాంతో అప్రమత్తమయిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కౌన్సిలర్లను క్యాతనపల్లిలోని తన నివాసానికి తరలించారు.

# సైలెంట్ మోడ్ లోకి కొట్టు సత్యనారాయణ

ఏలూరు, ఫిబ్రవరి 16 పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో సీనియర్ నేత అలకపాన్పు వైసీపీలో చర్చనీయాంశంగా మారింది. తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించడంతో..మాజీ డిప్యూటీ సీఎం, కొట్టు సత్యనారాయణ పూర్తిగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. పార్టీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ మెంబర్ పోస్ట్ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకూ ప్రజాపక్షంగా గానీ, పార్టీ పరంగా గానీ ఆయన గొంతు వినిపించకపోవడంతో, కొట్టు అలకపాన్పు ఎక్కినట్లు చర్చే జరుగుతోంది.వడ్డీ రఘురామ్ నాయుడుకు వైసీపీ అధిష్టానం తాడేపల్లిగూడెం అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా నియమించడంతో ఒక్కసారిగా సీన్ మారిపోయింది. అయితే కొట్టు మద్దతు ఇస్తారా, లేదా అన్న డైలమా కొనసాగింది. కానీ క్యాడర్ ఆయన మద్దతు ఉన్నా, లేకున్నా, ముందుకు వెళ్లడం తప్పదంటూ కొత్త రథసారథికి స్వాగతం పలకడం, నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశాన్ని సక్సెస్ చేయడంతో..కొట్టు డైలమాలో పడిపోయారట.ఈ సమావేశానికి ఇదే తాడేపల్లిగూడెంలో ఉండి కూడా కొట్టు సత్యనారాయణ హాజరుకాకపోవడం హాట్ టాపిక్‌గా మారింది. జిల్లా పార్టీ అధ్యక్షుడితో కలిపి వడ్డీ రఘురామ్ స్వయంగా కొట్టు సత్యనారాయణ నివాసానికి వెళ్లి మరీ, పార్టీ సమావేశానికి రావాలని ఆహ్వానించినా, ఆయన గైర్హాజరు కావడంపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారట. తాడేపల్లిగూడెం, పెంటపాడు మండల అధ్యక్షులు కూడా సమావేశానికి రాకపోవడంతో, వారిపై వేటు తప్పదేమోనన్న చర్చ మొదలైంది.తాడేపల్లిగూడెంలో క్యాడర్‌ను బలోపేతం చేసే పనిలో పడ్డారట వడ్డీ రఘురామ్. పార్టీ ఇంచార్జ్ బాధ్యతలు నుంచి తొలగించిన తర్వాత ఎక్కడా కనపడని కొట్టు సత్యనారాయణ..భీమవరం పర్యటనకు వెళ్లిన వైసీపీ అధినేత జగన్‌కు స్వాగతం పలికారు. ఆ సమయంలో కొట్టు సత్యనారాయణతో జగన్ కాస్త సీరియస్‌గానే వ్యవహరించినట్లు టాక్. అధిష్టానం నిర్ణయానికి ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందేనని చెప్పినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో, ఆ తర్వాత టీడీపీలో, ఆ తర్వాత వైసీపీలో చేరి ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ సీఎంగా కూడా పనిచేసిన కొట్టు సత్యనారాయణ నెక్స్ట్ స్టెప్ ఏంటనేది ఆసక్తికరంగా మారింది. ఓవైపు నియోజకవర్గంలో జనసేన ఎమ్మెల్యే ఉండటంతో ఆ పార్టీలోకి వెళ్లే ఛాన్స్ లేదంటున్నారు. ఇక టీడీపీలోకి వెళ్ళాలనుకున్నా..కొట్టు సత్యనారాయణను అంత తేలికగా పార్టీలోకి చేర్చుకోరని, పసుపు కండువా కప్పే అవకాశమే ఉండదని ప్రచారం జరుగుతోంది. దీంతో కొట్టు రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్న టాక్ వినిపిస్తోంది.తాడేపల్లిగూడెం వైసీపీలో రెండు వర్గాలు ఉండగా..కొట్టు సత్యనారాయణకు వైసీపీ అధిష్టానం చెక్ పెట్టడంతో..ఇక నియోజకవర్గంలో పార్టీ దూకుడుకు ఎలాంటి అడ్డంకులు ఉండబోవని క్యాడర్ హ్యాపీగా ఫీల్ అవుతోందట. గత ఎన్నికలకు ముందే కొట్టును తప్పించి ఉంటే..తాడేపల్లిగూడెంలో గెలిచే వాళ్లమంటూ పార్టీ పెద్దలకు చెప్పారట పలువురు ఫ్యాన్ పార్టీ లీడర్లు. దీంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ప్రతాపం చూపించండంటూ, నాయకులకు హితవు పలుకుతున్నారట వైసీపీ ముఖ్యనేతలు.కొత్త రథసారథి వడ్డీ రఘురామ్ అయినా అందర్నీ కలుపుకుని ముందుకెళ్తారో లేదో అన్నది కూడా చర్చనీయాంశంగా మారింది.

అలక మీదున్న కొట్టు సత్యనారాయణ యాక్టీవ్ అవుతారా? లేక తనదారి తన చూసుకుంటారా అనేది క్యాడర్‌ను వెంటాడుతున్న ప్రశ్న. కొట్టుకు మద్దతుగా వైసీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి గైర్హాజరైన మండల అధ్యక్షులపైనా వేటు వేస్తారా? వాళ్లిద్దరు కూడా వడ్డీ రఘురామ్‌తో కలిసి వస్తారా అనేది చూడాలి. ఇప్పటికైతే కొట్టు పొలిటికల్ ఫ్యూచర్‌లో డైలమాలో పడిందన్న చర్చ అయితే జరుగుతోంది.

# ఎన్నికలకు రెడీ అవుతున్న ఈసీ

విజయవాడ,, ఫిబ్రవరి 16 స్థానిక పోరు, మున్సిపల్ ఎన్నికలపై ఏపీలో ఇప్పటినుంచే రాజకీయ వేడి రాజుకుంటోంది. లోకల్ బాడీస్, మున్సిపాలిటీల గడువు దగ్గర పడుతుంది. దీంతో స్థానిక ఎన్నికలకు ఈసీ రెడీ అవుతోంది. ఏపీలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ఏప్రిల్‌లో ముగుస్తుంది. మార్చిలో.. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగియనుంది. అందుకు తగ్గట్లుగానే స్టేట్ ఎలక్షన్ కమిషన్ అరేంజ్‌మెంట్స్‌ను స్పీడప్ చేసింది. మార్చిలో టెన్త్ ఎగ్జామ్స్ అయిపోయాక మొదట మున్సిపల్ ఎన్నికలకు..ఆ తర్వాత కొంత సమయం తీసుకుని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని ప్లాన్ చేస్తున్నారట. దీంతో ఏపీ రాజకీయ వేడి రాజుకుంటోంది. గ్రామాల్లో ఎలక్షన్ హీట్ స్టార్ట్ అయింది.రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు మొదలెట్టింది. గత ఏడాది నుంచే ఏర్పాట్లలో బిజీ అయిపోయింది. అయితే జనగణన అడ్డంకిగా ఒకటి ఉందని ఆ మధ్య ప్రచారం జరిగింది. దాంతో ఎన్నికలు ఈ ఏడాది ఉండవేమో అని అనుకున్నారు. అయితే 2027 ఫిబ్రవరి 9 నుంచి 28 దాకా జనగణన ఉంటుందని అధికారులు ప్రకటించారు.స్థానిక ఎన్నికలు ముందుకు వచ్చాయి. యథావిధిగా షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరిపించాలని చూస్తున్నారట. మార్చి 9లోగా కార్పోరేషన్లు మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు చెందిన ఓటర్ల తుది జాబితాను ఫోటోలతో సహా రిలీజ్ చేయాలని ఎన్నికల సంఘం జిల్లాల అధికారులను ఆదేశించింది. ఆ తర్వాత ఓటర్ల జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల తేదీని ప్రకటిస్తారన్న టాక్ వినిపిస్తోంది.టీడీపీ 2014 నుంచి 2019 మధ్య అధికారంలో ఉన్నప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించలేదు. అనేక కారణాలతో జాప్యం జరిగింది. చివరికి ఎన్నికల ముందు ఎందుకు అనుకుని వాయిదా వేశారు. అయితే ఈ సారి అధికారంలో కూటమి మాత్రమే లేదు, జనసేన బీజేపీ కూడా ఉన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని వారంతా కోరుతున్నారు.ఎన్నికలు జరిగితే ద్వితీయ తృతీయ శ్రేణి నేతలకు స్థానికంగా పదవులు దక్కుతాయని అంటున్నారు. దాంతో చాలాకాలంగా ఈ ఎన్నికల కోసం అంతా వేచి చూస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికలు పెట్టి తీరాలన్న భావన కూటమి పెద్దల్లో వ్యక్తం అవుతోందట. అయితే ముందుగా కార్పోరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికలు పెట్టి..ఆ తర్వాత స్థానిక ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో సర్కార్ ఉందంటున్నారు. ఆ నిర్ణయం వెనక కూటమి పెద్దల వ్యూహం ఉందని కూడా చర్చ జరుగుతోంది.పట్టణాలలో మొదటి నుంచి వైసీపీకి కొంత బలం తక్కువగా ఉంటుంది. పైగా కూటమి పార్టీలకు అనుకూలంగా ఓటర్లు ఉంటారని అంటుంటారు. దాంతో పట్టణాల నుంచే పల్లెల వైపుగా స్థానిక ఎన్నికల యుద్ధాన్ని తీసుకెళ్లాలని కూటమి పెద్దలు ఆలోచన చేస్తున్నారట. కూటమి పటిష్ఠంగా ఉంది. పైగా విద్యావంతులు తటస్థులు ఇలా విభిన్న వర్గాలు పట్టణాల్లో తమకు అనుకూలంగా ఉంటారని భావిస్తున్నారట. అయితే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు పెడితే వైసీపీకి అసలైన రాజకీయ యుద్ధంగానే ఉంటుందని అంటున్నారు.కూటమి పార్టీలు ఉమ్మడిగా వస్తే వారిని తట్టుకుని నిలవాల్సిన అవసరం వైసీపీకి ఎంతైనా ఉంది. వైసీపీ ధీటైన వ్యూహాలను రచించి..బలమైన అభ్యర్థులను బరిలోకి నిలబెట్టకపోతే ఇబ్బంది తప్పదన్న చర్చ జరుగుతోందట. అయితే అధికారంలో ఏ పార్టీ ఉంటే..స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకే అనుకూలంగా ఫలితాలు వస్తుంటాయి. అయినా సరే తమ ఉనికి కోసం పోరాటం చేయాల్సిన బాధ్యత విపక్షంపైన ఉంటుంది.

ఎంతో కొంత తమ సత్తా చాటి తమ బలం పెంచుకోవాల్సి ఉంటుంది. కూటమితో అమీతుమీ తేల్చుకునేందుకు వైసీపీ సై అంటుందో లేక ఎన్నికలను లైట్ తీసుకుంటుందో వేచి చూడాలి.

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై పిర్యాదు

తాండూరు ఎన్నికల కోడ్ ఉల్లంఘించాడని తాండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేసాసిన తాండూరు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ముగియక ముందే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లి ఎన్నికల కోడ్ ఉల్లంఘించాడని పోలీసులకు బీఆర్ఎస్ సీనియర్ నేత శ్రీశైల్ రెడ్డి ఫిర్యాదు చేసారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారని దీంతో జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నేతల మీద అక్రమ కేసులు పెడుతున్నారని, మా మీద ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటామని శ్రీశైల్ రెడ్డి అన్నారు.

## పెంబర్తి లో ఉద్రిక్తత

జనగామ జిల్లా పెంబర్తి బైపాస్ వద్ద తొర్రూరు మున్సిపల్ ఎన్నికల వేళ హైడ్రామా నెలకొంది. కౌన్సిలర్లు వెళ్తున్న వాహనాన్ని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆయన అనుచరులు అడ్డుకుని దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరగడంతో పరిస్థితి యాక్షన్ సినిమాను తలపించింది. ఎట్టకేలకు పోలీసులు జోక్యం చేసుకోవడంతో బీఆర్ఎస్ కౌన్సిలర్ల బస్సు తొర్రూరుకు చేరుకుంది.

## బిల్ గేట్స్ కు స్వాగతం పలికిన మంత్రి లోకేష్



గన్నవరం అమరావతి పర్యటనలో భాగంగా గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న గేట్స్ ఫౌండేషన్ ఛైర్మెన్ బిల్ గేట్స్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, హోంమంత్రి అనిత, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వైద్య శాఖ మంత్రి సత్య కుమార్, అధికారులుస్వాగతం పలికారు.

# 10 ఏళ్లలో మూడింతలైన యూపీ బడ్జెట్

లక్నో, ఫిబ్రవరి 16, (న్యూస్ పల్స్) యోగి ఆదిత్యనాథ్.. పరిచయం అక్కరలేని పేరు. కరుడుగట్టిన హిందుత్వవాది. కుహానా లౌకికవాదులకు మొగుడు. దేశభక్తులు, మహిళా పక్షపాతి. కామాధులపైకి బుల్డోజర్లు నడిపిన ముఖ్యమంత్రి. సంచల నిర్ణయాలతో ఉత్తరప్రదేశ్‌లో వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చింది యోగి ప్రభుత్వం. ఈ క్రమంలో మరో రికార్డు సృష్టించింది. రాష్ట్ర చరిత్రలో అరుదైన రికార్డు నెలకొన్పింది.యూపీలో యోగి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చింది. ఈ ఏడాదితో పదేళ్లు పూర్తి చేసుకుంటుంది. అయితే ఆర్థిక మంత్రులు మారినా.. యోగి ప్రభుత్వంమే 2017?18 నుంచి 2026?27 వరకు వరుసగా 10 ఆర్థిక బడ్జెట్లు ప్రవేశపెట్టడం ద్వారా ఏకైక రికార్డు సృష్టించింది.చివరి బీజేపీ యేతర బడ్జెట్ రూ.3.4 లక్షల కోట్లు. అప్పటి ఆర్థిక మంత్రి అఖిలేష్ యాదవ్ ప్రవేశపెట్టారు. ఇక ప్రస్తుతం యోగి పాలనలో 2026?27కి రూ.9.13 లక్షల కోట్లు సుమారు మూడు రెట్లు పెరుగింది. ఆర్థిక స్థిరత్వం, పెట్టుబడుల ద్వారా ఈ ఎదుగుదల సాధ్యమైంది.ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, గ్రామీణ ఉపాధి, రవాణా, ఆసుపత్రులు, రోడ్ల అభివృద్ధికి అధిక నిధులు. రోడ్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, పారిశ్రామిక ప్రాంతాలు, ఆరోగ్య సౌకర్యాలు మెరుగుపడ్డాయి.అఖిలేష్ యాదవ్ పాలన తర్వాత యోగి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసింది. పెరిగిన బడ్జెట్‌లు రాష్ట్రాన్ని దేశ ఆర్థిక శక్తిగా మార్చాయి. ఉపాధి, మౌలిక సదుపాయాలపై దష్టి దీర్ఘకాల ప్రయోజనాలు ఇస్తాయి. ఈ రికార్డు పాలనా స్థిరత్వానికి, ప్రణాళికా బద్ధతకు చిహ్నం.

# సెక్స్ కోసం ప్రత్యేక దీవి ఎఫ్ స్టీన్ మాములోడు కాదు

న్యూయార్క్, ఫిబ్రవరి 16, కొద్దిరోజులుగా అంతర్జాతీయ మీడియాలో ఎఫ్ స్టీన్ గురించి విపరీతమైన చర్చ నడుస్తోంది.. అతడికి సంబంధించిన ఏవో ఫైల్స్ తెర పైకి వచ్చాయని.. వారంతా కూడా సమాజంలో పేరుపొందిన వ్యక్తులని.. వ్యక్తిగత భోగాల కోసం.. పద్ధతిలేని సుఖాల కోసం వారంతా అక్కడికి వచ్చేవారని.. ఎఫ్ స్టీన్ వారికోసం ఆ దీవిని అలా ఏర్పాటు చేశాడని ఇప్పుడు సరికొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.అమెరికా దేశస్థుల వ్యవహారాలు ప్రపంచానికి కొత్త కాదు. అప్పట్లో బిల్ గేట్స్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మోనిక లెవెన్స్ తో సాగించిన వ్యవహారం ప్రపంచ వ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఆ తర్వాత అమెరికాలోని పేరుపొందిన వ్యక్తుల వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి రావడం మొదలైంది. ఇప్పుడు ఈ ఫైల్స్ ద్వారా అమెరికాలో పేరుపొందిన వ్యక్తుల చీకటి వ్యవహారాలు మరింతగా తెలుస్తున్నాయి.ఎఫ్ స్టీన్ భూమ్మీద లేకపోయినప్పటికీ.. అతడు సాగించిన వ్యవహారాలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. ఎఫ్ స్టీన్ అనేవాడు ఒక బ్రోకర్. వాడి లక్ష్యం ప్రపంచంలో ఉన్న ఆగర్భ శ్రీమంతులకు స్వర్గసుఖాలను అందించడం.. దానిని అతడు వృత్తిగా మార్చుకున్నాడు. ఎఫ్ స్టీన్ కు సెయింట్ జేమ్స్ అనే ఒక సొంత దీవి ఉండేది. దీనికి ఎపి స్టయిన్, పీడో ఫైల్ అనే పేర్లు కూడా ఉన్నాయి. పీడో ఫైల్ అంటే.. కౌమార బాలికల పై ఉండే ఆకర్షణ కలిగి ఉండే ఒక రకమైన సైకో లక్షణం. ఎఫ్ స్టీన్ బ్రోకర్ పని చేసి భారీగా కూడపెట్టాడు. ఇతడికి బోయింగ్ 727 అనే సొంత విమానం ఉండేది. దీనికి అతడు లోలిటా ఎక్స్ ప్రెస్ అనే పేరు కూడా ఉండేది. లోలిటా అంటే కామంత కళ్ళు మూసుకుపోయిన ఒక మృగాడి వాంఛలు తీర్చే కౌమార బాలిక అని అర్థం.ఎఫ్ స్టీన్ కు రాజకీయ నాయకులతో సంబంధాలు ఉండేవి. ప్రపంచ కుబేరులతో సాన్నిహిత్యం ఉండేది. వారికోసం అనేక ప్రాంతాలలో ఉన్న కౌమార బాలికలను ఎఫ్ స్టీన్ అక్కడికి తీసుకొచ్చేవాడు. వారంతా కూడా పేద కుటుంబాలకు చెందిన వారే.లోలిటా విమానంలో ప్రపంచ కుబేరులను అక్కడికి తీసుకెళ్లి.. కౌమార బాలికలతో దారుణమైన పనులు చేసి వచ్చేవారు. ఎఫ్ స్టీన్ కు ఉన్న పరిచయాల ద్వారా అనేకమంది అమ్మాయిలను ఇక్కడికి తీసుకొచ్చేవాడు. తద్వారా దీవిని ఒక భోగం మేళ గా మార్చేశాడు.ఈ బ్రోకర్ పని ద్వారా వచ్చిన డబ్బుతో అతడు అత్యంత విలాసవంతమైన జీవితం గడిపాడు. తర్వాత 2019లో అరెస్టు అయ్యాడు. జైల్లోనే అతడు కన్నుమూశాడు. కొందరేమో ఆత్మహత్య అని.. ఇంకొందరేమో ఈ రహస్యాలు మొత్తం బయటికి వస్తాయని భయంతో పెద్ద వ్యక్తులు అతడిని అంతం చేసి ఉంటారని.. ఇలా రకరకాల ప్రచారాలు వచ్చాయి.ఇక తాజాగా అమెరికా లోని జస్టిస్ విభాగం ఎఫ్ స్టీన్ ఫైల్స్ పేరుతో ఏకంగా 30 లక్షల డాక్యుమెంట్లను, 2000 పైగా వీడియోలను, 1,80,000 పైగా ఫోటోలను బయటపెట్టింది. అందులో బిల్ గేట్స్ కొంతమంది రష్యన్ కౌమార బాలికలతో వ్యవహారాలు సాగించాడని.. అందువల్లే ఆయనకు సుఖ రోగాలు కూడా వచ్చాయని ఆరోపణలు వినిపించాయి. అతడు తీరు నచ్చక మెలిందా విడాకులు కూడా ఇచ్చిందని ప్రచారం కూడా ఉంది.

ఎఫ్ స్టీన్ బాగోతం బయటపడిన తర్వాత ప్రసిద్ధ మనుషుల వెనుక ఉన్న నీలి వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి. ఆ తర్వాత వాటికి ఖండనలు కూడా వచ్చాయి. సాధారణంగా మనం ఒకరిని ఆదర్శంగా తీసుకుంటే.. వారి మేధస్సును చూసి పొంగిపోతుంటాం. వారు సంపాదించిన డబ్బు చూసి ఆశ్చర్యపోతుంటాం. కానీ ఆ పెద్ద వ్యక్తుల ముసుగులు తీసి అసలు రూపాలు చూపిస్తుంటే ఆందోళన చెందుతాం. ఎఫ్ స్టీన్ ఫైల్స్ వ్యవహారంలో బిల్ గేట్స్, ఇతర వ్యక్తుల అసలు రూపాలు వెలుగులోకి వచ్చాయి.ఎఫ్ స్టీన్ దీవి గురించి తెలిసిన తర్వాత.. ఇంకా అనేక విషయాలు ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. పేద బాలికలను ఇక్కడికి తీసుకొచ్చేవారు. వారిని లోలిటా విమానంలో తిప్పేవారు. మసాజ్ థెరపీ ద్వారా బాలికలకు మాయమాటలు చెప్పేవారు. ఒక్కసారిగా వారిని ఈ కూపంలోకి లాగేవారు. ఇందులోకి వచ్చిన తర్వాత ఆ అమ్మాయిలకు బయటకు వెళ్లే అవకాశం ఉండేది కాదు. ఇప్పుడు అమెరికా ప్రభుత్వం విడుదల చేస్తున్న ఫైల్స్ కేవలం ఫోటోలు ? వీడియోలు మాత్రమే కాదు.. ఆ బాలికల మౌన రోదన..

# గులాబీకి ముల్లుగా మారిన కవిత...



హైదరాబాద్, ఫిబ్రవరి 16 తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు ఊహించని మలుపులు తిరుగుతోంది. భారత్ రాష్ట్ర సమితి ప్రస్తుతం పూర్వవైభవం పోరాడుతున్న తరుణంలో, ఆ పార్టీ ఇంటి పోరే పెద్ద శాపంగా మారేలా కనిపిస్తోంది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సొంతంగా పార్టీ పెట్టే దిశగా అడుగులు వేయడం గులాబీ బాటలో ముళ్ల కంచెగా మారుతోంది. పైకి బీఆర్ఎస్ శ్రేణులు ఆత్మవిశ్వాసం ప్రకటిస్తున్నా, క్షేత్రస్థాయిలో కవిత చీల్చే ప్రతి ఓటు పార్టీ పునాదులను కదిలిస్తుందని తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి.మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సొంతంగా రాజకీయ అస్తిత్వం కోసం అడుగులు వేయడం, గులాబీ దళానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ముఖ్యంగా ఇటీవలి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, ఆ తర్వాత కవిత చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ పునాదులను కదిలిస్తున్నాయి.నేరుగా పార్టీ ప్రకటించకపోయినా, మున్సిపల్ ఎన్నికల్లో కవిత తన మద్దతుదారుల ద్వారా 'సింహం' గుర్తుకు మద్దతు ఇచ్చి క్షేత్రస్థాయిలో తన బలాన్ని నిరూపించుకున్నారు. కొన్ని కీలక నియోజకవర్గాల్లో ఈ గుర్తుపై పోటీ చేసిన అభ్యర్థులు సాధించిన ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపోటములను శాసించాయి. ఇది కేవలం యాదృచ్ఛికం కాదు, ఒక పక్కా వ్యూహంతో జరిగిన రాజకీయ దాడి అని విశ్లేషకులు భావిస్తున్నారు. కవిత చీల్చే ప్రతి ఓటూ నేరుగా బీఆర్ఎస్ ఖాతా నుంచే మైనస్ అవుతుండటం ఆ పార్టీ అగ్ర నాయకత్వాన్ని ఆందోళనలో పడేసింది.కవిత తన విమర్శనాస్త్రాలను కేవలం ప్రత్యర్థి పార్టీల వైపు కాకుండా సొంత సోదరుడు కేటీఆర్, బావ హరీష్ రావుల వైపు మళ్లించడం ఇక్కడ ఆసక్తి రేపుతోంది. క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను గాలికి వదిలేశారంటూ ఆమె చేస్తున్న వ్యాఖ్యలు పార్టీ కార్యకర్తల్లో తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. తండ్రి కేసీఆర్ పట్ల అపారమైన గౌరవం ప్రకటిస్తూనే, ప్రస్తుత పార్టీ నిర్వహణపై ఆమె నిప్పులు చెరుగుతున్నారు. దీనివల్ల పార్టీలో అసంతృప్తిగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకత్వం కవిత వైపు చూసే అవకాశం ఏర్పడింది. బీఆర్ఎస్‌లో తలెత్తిన శూన్యతను తన వైపు తిప్పుకోవడంలో ఆమె సఫలమవుతున్నట్లు కనిపిస్తోంది.ప్రస్తుతం కవిత తన రాజకీయ ఎజెండాలో బీసీ సామాజిక వర్గాన్ని ప్రధాన అస్త్రంగా ఎంచుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, వారికిచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆమె చేస్తున్న ఆరోపణలు పార్టీ సంప్రదాయ ఓటు బ్యాంకుపై గట్టి దెబ్బ కొట్టేలా ఉన్నాయి. వచ్చే మూడు నెలల్లో కొత్త పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తానని స్పష్టం చేయడం, అంతర్జాతీయ స్థాయి రాజకీయ వ్యూహకర్తల సహకారం తీసుకుంటున్నారనే వార్తలు బీఆర్ఎస్‌కు ముందరి కాళ్ళ బంధంగా మారాయి.మున్సిపల్ ఫలితాల అనంతరం కవిత చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ శ్రేణులకు ఆగ్రహం తెప్పిస్తున్నాయి. "ఇది కేవలం టీజర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది" అంటూ ఆమె ఇచ్చిన వార్నింగ్, రాబోయే రోజుల్లో పోరు మరింత ముదురుతుందని సంకేతాలిచ్చింది. తెలంగాణ జాగృతి నెట్‌వర్క్‌ను ఇప్పుడు పూర్తిస్థాయి రాజకీయ శక్తిగా మార్చడం ద్వారా, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ బీఆర్ఎస్ ఓట్లను చీల్చేందుకు ఆమె సిద్ధమవుతున్నారు.తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్, బీజేపీ బలంగా ఉన్నాయి. ఇలాంటి త్రిముఖ లేదా చతుర్ముఖ పోటీ నెలకొన్న తరుణంలో, కవిత నేతృత్వంలోని కొత్త శక్తి 4 నుంచి 5 శాతం ఓట్లు చీల్చినా, అది బీఆర్ఎస్ అభ్యర్థుల పాలిట మరణశాసనమే అవుతుంది. ఒకే సిద్ధాంతం, ఒకే రకమైన ఓటు బ్యాంకు ఉన్నప్పుడు.. చీలిక అనేది ఎప్పుడూ మాతృ పార్టీకే నష్టం చేకూరుస్తుంది.రాజకీయాల్లో సానుభూతి అనేది ఒక శక్తివంతమైన ఆయుధం. కవిత తనపై వస్తున్న విమర్శలను ఎదుర్కుంటూనే, తనకంటూ ఒక స్వతంత్ర అస్తిత్వాన్ని సృష్టించుకుంటున్నారు. ఈ రాజకీయ యుద్ధంలో కవిత అధికారంలోకి వస్తారా లేదా అన్నది పక్కన పెడితే, బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ఆమె ప్రధాన కారకురాలిగా మారే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, కవిత వేస్తున్న అడుగులను గమనిస్తుంటే, రానున్న రోజుల్లో తెలంగాణలో చతుర్ముఖ పోరు తప్పదనిపిస్తోంది. ఒకవైపు అధికార కాంగ్రెస్ బలాన్ని పెంచుకుంటుంటే, మరోవైపు బీజేపీ తన ఉనికిని చాటుకుంటోంది. ఈ పరిస్థితుల్లో కవిత రూపంలో ఎదురవుతున్న ఈ సొంత ముప్పును బీఆర్ఎస్ ఎలా ఎదుర్కొంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఆమె చేసే విమర్శలు ఆమెకు సానుభూతిని కూడగట్టడమే కాకుండా, తనకంటూ ఒక స్వతంత్ర రాజకీయ అస్తిత్వాన్ని సృష్టిస్తున్నాయి. ఈ రాజకీయ యుద్ధంలో కవిత గెలుస్తారో లేదో కానీ, బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ఆమె ప్రధాన కారకురాలిగా మారే అవకాశాలు మెండుగా ఉన్నాయిసొంత గూటి నుంచే మొదలైన ఈ 'సింహ' గర్జనను గులాబీ దళం ఎలా తట్టుకుంటుందో వేచి చూడాలి.

# ధురంధర్ వసూళ్ల సునామి

## 1370 కోట్లవసూళ్లు...




ముంబై, ఫిబ్రవరి 16, (న్యూస్ పల్స్) కొన్ని సినిమాలు హిట్ అవుతాయని ముందే ఊహిస్తాము, కానీ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోయే రేంజ్ హిట్ అవుతుందని ఊహించలేము. మనమే కాదు, కష్టపడి ఆ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శక నిర్మాతలు కూడా ఊహించలేరు. ఈమధ్య కాలం లో ఇలాంటి సంఘటన 'ధురంధర్' చిత్రం విషయం లో జరిగింది. విడుదలకు ముందు ఈ చిత్రం పై అనేక రూమర్స్ వినిపించేవి. నిర్మాతలు భారీ బడ్జెట్ ని ఖర్చు చేశారు, ఇప్పుడు వాళ్లకు విడుదల చేయడానికి కుదరడం లేదు, అడ్వాన్స్ బుకింగ్స్ చాలా వీక్ గా ఉన్నాయి, కచ్చితంగా డిజాస్టర్ ఓపెనింగ్స్ వస్తుంది, సినిమా పెద్ద ఫ్లాప్ అవుతుంది అంటూ రకరకాలుగా సోషల్ మీడియా ద్వారా కామెంట్స్ చేశారు. అలాంటి ప్రతికూల పరిస్థితులలో విడుదలైన ఈ చిత్రం, మొదటి రోజు నుండి క్లోజింగ్ వరకు బాక్స్ ఆఫీస్ వద్ద రాబట్టిన వసూళ్లను చూసి ట్రేడ్ విమర్శించిన వాళ్లకు కూడా మైండ్ బ్లాక్ అయ్యే రేంజ్ వసూళ్లను రాబట్టి సెన్సేషన్ సృష్టించింది.విడుదలై నేటికి 75 రోజులైంది. ఇప్పటికీ ఈ సినిమా నార్త్ ఇండియా లో నడుస్తూనే ఉంది. మరో పక్క నెట్ ఫ్లిక్స్ లో విడుదలై కేవలం పది రోజుల్లోనే 16 లక్షల వ్యూస్ ని సొంతం చేసుకుంది ఈ చిత్రం. అయినప్పటికీ కూడా ఈ చిత్రాన్ని థియేటర్స్ లో చూస్తూనే ఉన్నారు జనాలు. అయితే నేటితో దాదాపుగా నార్త్ ఇండియా లో కూడా ఈ చిత్రానికి సంబంధించిన థియేట్రికల్ రన్ ముగిసినట్టే. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రానికి వచ్చిన క్లోజింగ్ కలెక్షన్స్ గురించి మాట్లాడుకుందాం. ముందుగా ఓవర్సీస్ విషయానికి వస్తే, అక్కడ ఈ చిత్రాన్ని మిడిల్ ఈస్ట్ దేశాల్లో విడుదల చేయనివ్వలేదు. బాలీవుడ్ సినిమాలకు భారీ మార్కెట్ ఇది. అయినప్పటికీ కూడా ఓవర్సీస్ నుండి ఈ చిత్రం 300 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టి సంచలనం సృష్టించింది.ముఖ్యంగా నార్త్ అమెరికా లో ఈ చిత్రం 20 మిలియన్ డాలర్లకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టి, ఆల్ టైం బాలీవుడ్ హైయెస్ట్ గ్రాసర్ గా నిల్చింది. ఓవరాల్ గా చూస్తే 'బాహుబలి 2' తర్వాత టాప్ 2 గ్రాసర్ గా చెప్పుకోవచ్చు. అదే విధంగా ఇండియా లో ఈ 75 రోజుల్లో ఈ చిత్రానికి 900 కోట్ల రూపాయలకు పైగా నెట్ వసూళ్లు, 1070 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లు వచ్చాయి. వరల్డ్ వైడ్ గా చూస్తే 1370 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లు వచ్చినట్టు చెప్తున్నారు ట్రేడ్ విశ్లేషకులు. సీక్వెల్ క్రేజ్ లేకుండా, కేవలం హిందీ భాష నుండి ఈ రేంజ్ గ్రాస్ వసూళ్లు రావడం అనేది సాధారణమైన విషయం కాదు. మార్చి 19 న ఈ సినిమాకు కొనసాగింపుగా 'ధురంధర్ 2 ' విడుదల కాబోతుంది. ఈ చిత్రం హిందీ తో పాటు తెలుగు, తమిళం మరియు ఇతర భాషల్లో కూడా విడుదల కాబోతుంది.

# ప్రభాస్ కోసం 9వేల కోట్లు.



హైదరాబాద్, ఫిబ్రవరి 16, ఈమధ్య కాలం లో ఓటీటీ సంస్థలు నిర్మాతలకు పెడుతున్న ఆంక్షల కారణంగా సినీ నిర్మాతలు ఎంత ఇబ్బంది పడుతున్నారో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. కరోనా లాక్ డౌన్ సమయం లో, కేవలం ఓటీటీ రైట్స్ నుండే నిర్మాతలకు పెట్టిన బడ్జెట్ తిరిగి వెనక్కి వచ్చేది. కానీ ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితులు లేవు. ఓటీటీ సంస్థలకు కూడా వరుసగా నష్టాలు రావడం తో, సినిమా థియేటర్స్ లో విడుదలై సూపర్ హిట్ టాక్ తెచ్చుకొని, భారీ వసూళు సాధిస్తేనే మీరు కోరినంత డబ్బులు ఇస్తాము. లేదంటే మాట్లాడుకున్న దాంట్లో 50 శాతం తగ్గించి ఇస్తామంటూ నిర్మాతలకు చెప్తున్నారు. నెట్ ఫ్లిక్స్ , అమెజాన్ ప్రైమ్(సంస్థల రేంజ్ నుండి, చిన్న చిన్న ఓటీటీ సంస్థల వరకు ఇప్పుడు అందరూ ఇదే పద్దతిని అనుసరిస్తున్నారు. ముఖ్యంగా నెట్ ఫ్లిక్స్ సంస్థ గురించి మాట్లాడుకోవాలి.

ఈ సంస్థ ఒక సినిమాని కొనుగోలు చెయ్యాలంటే చాలా అంశాలను పరిగణలోకి తీసుకుంటుంది. ఎంత పెద్ద సూపర్ స్టార్ సినిమాకు అయినా, పైన చెప్పిన ఆంక్షలు తప్పవు, కానీ ఒక్క ప్రభాస్కి మాత్రం ఇలాంటి ఆంక్షలను మినహాయించింది నెట్ ఫ్లిక్స్ సంస్థ. ఇక నుండి రాబోయే ప్రతీ ప్రభాస్ సినిమాని నెట్ ఫ్లిక్స్ సంస్థ కొనుగోలు చెయ్యాలని ఫిక్స్ అయ్యిందట. అందుకోసం 9 వేల కోట్ల బడ్జెట్ టార్గెట్ ని పెట్టుకున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే 'స్పిరిట్' చిత్రాన్ని కొనుగోలు చేసింది. దాదాపుగా 180 కోట్ల రూపాయిలను ఈ సినిమా కోసం వెచ్చించింది నెట్ ఫ్లిక్స్ సంస్థ. ఈ చిత్రం తర్వాత రాబోయే 'ఫౌజీ', 'కల్కి 2', 'సలార్ 2' చిత్రాలకు విడుదల తేదీలను ప్రకటించగానే కొనుగోలు చేయడానికి సిద్ధం గా ఉందట.వీటితో పాటు ప్రభాస్, ప్రశాంత్ వర్మ కాంబినేషన్ లో రాబోతున్న చిత్రం, ఇక ఆ తర్వాత ఏ సినిమా విడుదలైన నెట్ ఫ్లిక్స్ లోనే ప్రభాస్ సినిమాలు ఉంటాయని టాక్. ప్రభాస్ కోసం వాళ్ళు కేటాయించిన 9000 కోట్ల బడ్జెట్ పూర్తి అయ్యే వరకు ఆయన సినిమాలు కొంటునే ఉంటారట. ఎందుకు నెట్ ఫ్లిక్స్ సంస్థ ప్రభాస్ సినిమాలకు ఇంత మక్కువ చూపిస్తుంది అంటే, ఆయన సినిమాలకు వచ్చిన వ్యూస్ అలాంటివి మరీ. సలార్ చిత్రానికి హిందీ వెర్షన్ లేకుండా ఏకంగా 18 మిలియన్ వ్యూస్ వచ్చాయి. సాధారణంగా నెట్ ఫ్లిక్స్ లోని మన ఇండియన్ భాషల్లో హిందీ బాషలోనే సినిమాలను చూసేందుకు ఎక్కువగా మక్కువ చూపిస్తుంటారు ఆడియన్స్. ఉదాహరణకు 'కల్కి' చిత్రాన్ని తీసుకుందాం, ఈ సినిమా హిందీ వెర్షన్ నెట్ ఫ్లిక్స్ లో విడుదలైంది. కేవలం ఈ ఒక్క వెర్షన్ కి 15 మిలియన్ వ్యూస్ వచ్చాయి. దీనిని బట్టీ హిందీ వెర్షన్ పవర్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. కేవలం ప్రభాస్ సినిమాలకే ఇలా జరిగాయి. చివరికి ఆదిపురుష్ హిందీ వెర్షన్ కి కూడా ఇక్కడ అద్భుతమైన వ్యూస్ వచ్చాయి. ఈ కారణం చేతనే ప్రభాస్ సినిమాలను కొనుగోలు చేయడం కోసం అంతలా పరితపిస్తోంది నెట్ ఫ్లిక్స్ సంస్థ.

# తెలంగాణలో వలంటీర్ల వ్యవస్థ

నిజామాబాద్, ఫిబ్రవరి 16 యాసంగి పంట డిజిటల్ సర్వేను పూర్తి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువును చేరుకోవడానికి, తాత్కాలికంగా వాలంటీర్లు, ప్రైవేట్ సర్వేయర్లను నియమించాలని నిర్ణయించింది.రాష్ట్రవ్యాప్తంగా, 10,621 గ్రామాలలో 19.469 మిలియన్ల సర్వే నంబర్లు ఉన్నాయి. ఈ గ్రామాలలో 9,795 గ్రామాలకు గ్రామ మ్యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. 17.436 మిలియన్ల సర్వే నంబర్లకు అనుసంధానించిన పంట భూములను సర్వే చేసే బాధ్యత ప్రైవేట్ సర్వేయర్లు వాలంటీర్లకు అప్పగించారు. మిగిలిన 826 గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ంఇూలు) పోడు భూముల సర్వేలను నిర్వహిస్తారు.ప్రతి గ్రామంలో ఒక స్థానికుడిని వాలంటీర్‌గా ఎంపిక చేస్తారు. ప్రతిరోజూ, వారు 150 నుంచి 200 సర్వే నంబర్లకు సంబంధించిన పంటల ఫొటోలను తీసుకొని మొబైల్ యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాలి. అధికారులు ఫొటోకు రూ.7 చెల్లింపును నిర్ణయించారు.కేంద్ర ప్రభుత్వం సర్వే కోసం రూ.30.42 కోట్లు కేటాయించింది. వీటిలో రూ.2.93 కోట్లు ఇప్పటికే వర్షాకాల సర్వేకు ఖర్చు చేశారు. మిగిలిన నిధులను ప్రస్తుత రబీ సీజన్ సర్వేను పూర్తి చేయడానికి ఉపయోగిస్తారు.ఇటీవల, కేంద్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్ చావ్లా రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశమై, డిజిటల్ సర్వేను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని నొక్కి చెప్పారు.బీఎస్సీ అగ్రికల్చర్ డిప్లొమా, ఇతర సైన్స్ అర్హతలు ఉన్నవారు లేదా ఇంటర్మీడియట్ లేదా 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. వారు మొబైల్ యాప్‌లను ఉపయోగించడంలో అన్నీ తెలిసి ఉండాలి. సర్వే పూర్తయ్యే వరకు వారు సెలవు లేకుండా పని చేయాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

# తెలంగాణలో కమలం పొత్తుల ప్లాన్

## ఏపీ వ్యూహం తప్పదా

హైదరాబాద్, ఫిబ్రవరి 16 దాదాపు గత ఆరేళ్ల నుంచి తెలంగాణలో భారతీయ జనతా పార్టీ బలోపేతం అవుతుంది అంటూ ఆ పార్టీ నాయకత్వం చెప్పే ప్రయత్నం చేస్తూనే ఉంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అసెంబ్లీ సీటు మాత్రమే గెలుచుకుని ఆ మరుసటి ఏడాది జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఏకంగా నాలుగు ఎంపీ స్థానాలు గెలుచుకుంది ఆ పార్టీ. 2023 ఎన్నికల్లో అసెంబ్లీలో పర్వాలేదు అనిపించిన బిజెపి ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో ఏకంగా ఎనిమిది స్థానాలు గెలుచుకుంది. దీంతో ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి ఊహించని దెబ్బ తగిలిందనే చెప్పాలి.

ఇక ఆ తర్వాత నుంచి భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపించలేకపోతోంది.గత ఏడాది జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆ పార్టీ.. కనీసం ప్రభావం చూపించలేదు. ఇక పంచాయతీ ఎన్నికల్లో కూడా పార్టీకి ప్రజలనుంచి మద్దతు కరువైంది. పార్టీ నాయకులు మాటలు చెప్పడమే మినహా బలోపేతం చేయలేకపోతున్నారనేది ఆ పార్టీ కేడర్ ఆవేదన. మున్సిపల్ ఎన్నికల్లో కూడా పార్టీ పెద్దగా ప్రభావం చూపించలేదు. కనీసం తమ ఎంపీలు ఎమ్మెల్యేలు ఉన్నచోట కూడా పార్టీ మున్సిపల్ స్థానాలను కైవసం చేసుకోలేకపోయింది. అయితే ఇప్పుడు.. బిజెపికి రాజకీయ పరిశీలకులు సూచనలు చేస్తున్నారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో తెలంగాణలో పార్టీ అధికారంలోకి రావాలంటే పొత్తు పెట్టుకుని ముందుకు వెళ్లడం మినహా ఆ పార్టీకి మరో మార్గం లేదని.. దీనిపై అధిష్టానం కసరత్తు చేయాలని సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ఫార్ములాను తెలంగాణలో కూడా అమలు చేస్తేనే ఆ పార్టీ సత్తా చాటే అవకాశం ఉంటుందని.. స్థానిక సంస్థల్లో పట్టు లేనప్పుడు ఎంపీ స్థానాలు గెలిచిన పార్టీ బలోపేతం కావడం కష్టం అంటూ హెచ్చరిస్తున్నారు పరిశీలకులు. నాయకులు విమర్శలకు మాత్రమే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకును వీలైనంత త్వరగా తమ వైపుకు తిప్పుకోకపోతే పార్టీ మరింతగా బలహీనపడే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో పొత్తు పెట్టుకోకుండా బిజెపి ముందుకు వెళ్ళవద్దని.. కాంగ్రెస్ పార్టీని తక్కువ అంచనా వేయడం కరెక్ట్ కాదంటూ అభిప్రాయపడుతున్నారు. జనసేన పార్టీతో కలిసి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి ఉంటే మంచి ఫలితాలు వచ్చేవని ఆ పార్టీ నాయకత్వానికి పలువురు సూచిస్తున్నారు.

**ప్లాన్ బీలో కేటీఆర్...**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ సాధించిన ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయని, రాబోయే రోజుల్లో మరింత మెరుగైన ఫలితాల కోసం పటిష్టమైన కార్యాచరణ రూపొందిస్తామని ఆయన ప్రకటించారు.: సుమారు 700-800 వార్డుల్లో విజయం సాధిస్తామని ఆశించామని, ప్రస్తుతం 15 మున్సిపాలిటీల్లో స్పష్టమైన మెజారిటీ సాధించామని కేటీఆర్ తెలిపారు. మరో 37 చోట్ల హంగ్ ఏర్పడిందని, అక్కడ బీఆర్ఎస్ బలంగా ఉందని పేర్కొన్నారు. గద్వాల, వర్ధన్నపేట వంటి చోట్ల అధికారులు రీకౌంటింగ్ పేరుతో కాలయాపన చేశారని, అయినప్పటికీ కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని కొనియాడారు.అధికార కాంగ్రెస్ పార్టీ డబ్బు, మద్యం, పోలీసు యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని అక్రమాలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు.సింగరేణి ప్రాంతంలో అక్రమాలను అడ్డుకునేందుకు సీపీఐతో కలిసి పనిచేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతు ఇస్తామని, ఈ మేరకు కూనంనేని సాంబశివరావుతో మాట్లాడినట్లు వెల్లడించారు.హంగ్ ఏర్పడిన చోట చైర్మన్ పీఠాల కోసం కాంగ్రెస్, బీజేపీలు లోపాయికారీ ఒప్పందాలు చేసుకుంటున్నాయని, బేరసారాలకు తెరలేపాయని విమర్శించారు.ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే, బీఆర్ఎస్ నుంచి వెళ్లిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్రానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని ప్రజలు బలంగా నమ్ముతున్నారని ఆయన పునరుద్ఘాటించారు.

# ఆత్మరక్షణలో గులాబీ

హైదరాబాద్, ఫిబ్రవరి 16 తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భారత్ రాష్ట్ర సమితిని ఆత్మరక్షణలో పడేలా చేశాయి. "అధికార పక్షంపై వ్యతిరేకత ఉంది.. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.. గులాబీ జెండా మళ్ళీ రెపరెపలాడుతుంది" అని ఆ పార్టీ అభ్యర్థులు, నేతలు చేసిన ప్రచారం క్షేత్రస్థాయిలో నీటి మూటగానే మిగిలిపోయింది. వెలువడిన ఫలితాలు బీఆర్ఎస్ వర్గాల్లో తీవ్ర నిరాశను మిగిల్చాయి.మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ తన హవాను కొనసాగించగా, బీఆర్ఎస్ మాత్రం ద్వితీయ స్థానానికే పరిమితమైంది. మొత్తం స్థానాల్లో కాంగ్రెస్ సగానికి పైగా కైవసం చేసుకుని ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. బీఆర్ఎస్ కేవలం 770 వార్డులకే పరిమితం కావడం ఆ పార్టీ బలాన్ని గణనీయంగా తగ్గించినట్లయింది. హైదరాబాద్ చుట్టుపక్కల మినహా రాష్ట్రవ్యాప్తంగా గులాబీ పార్టీ గ్రాఫ్ పడిపోవడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.బీఆర్ఎస్ వైఫల్యానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు బీఆర్ఎస్ కు బలమైన ఓటు బ్యాంక్ ఉన్న పట్టణ ప్రాంతాల్లో ఇప్పుడు కాంగ్రెస్ చొచ్చుకుపోయింది. హైదరాబాద్ చుట్టుపక్కల మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోని కొన్ని మున్సిపాలిటీల్లో మాత్రమే బీఆర్ఎస్ ప్రభావం చూపగలిగింది. కానీ, ఉత్తర తెలంగాణ, ఉమ్మడి నల్గొండ వంటి ప్రాంతాల్లో పార్టీ గాలి తీసేసింది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతమే ఇప్పుడు కూడా కొనసాగింది. అంటే, పార్టీ కొత్తగా ఓటర్లను ఆకర్షించలేకపోయింది. "ప్రభుత్వ వ్యతిరేక ఓటు" తమకే పడుతుందని ఆశించిన బీఆర్ఎస్ కు, ఆ ఓట్లు చీలిపోవడం లేదా కాంగ్రెస్ వైపు మొగ్గడం పెద్ద దెబ్బ. అసెంబ్లీ ఎన్నికల తర్వాత వరుసగా ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు పార్టీని వీడటం కేడర్ లో నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసింది. క్షేత్రస్థాయిలో కార్యకర్తలను నడిపించే నాథుడు కరువవ్వడం బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణం.మున్సిపల్ ఫలితాలను విశ్లేషిస్తే, బీఆర్ఎస్ కేవలం 'గ్రేటర్ హైదరాబాద్' పార్టీగా మారుతోందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. సిటీ శివారు మున్సిపాలిటీల్లో ఆశించిన ఫలితాలు వచ్చినప్పటికీ, జిల్లాల్లోని పురపాలికల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది. నల్గొండ కార్పొరేషన్ ను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం?, కరీంనగర్, నిజామాబాద్ లో బీజేపీ గట్టి పోటీ ఇవ్వడం చూస్తుంటే బీఆర్ఎస్ కు తన సొంత ప్రాబల్యం ఉన్న చోట కూడా పట్టు తప్పుతోందని స్పష్టమవుతోంది.అధికారంలో ఉన్న పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఎడ్జ్ ఉండటం సహజమేనని బీఆర్ఎస్ నేతలు సరిపెట్టుకోవచ్చు. కానీ, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ వరుస విజయాలు సాధించడం అనేది కేవలం అధికార ప్రభావం మాత్రమే కాదు. కాంగ్రెస్ అమలు చేస్తున్న గ్యారంటీలు, పట్టణ మౌలిక సదుపాయాలపై పెట్టిన దృష్టి ఓటర్లను ఆ పార్టీ వైపు తిప్పుకున్నాయి. బీఆర్ఎస్ నేతలు కేవలం సోషల్ మీడియాలో, టీవీ డిబేట్లలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే తప్ప.. క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి నమ్మకాన్ని కలిగించడంలో విఫలమయ్యారనేది రాజకీయ విశ్లేషకులు చెప్తున్నమాట.బీఆర్ఎస్ ఇకనైనా తన పంథాను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. కేవలం హైదరాబాద్ కేంద్రంగా రాజకీయం చేస్తే సరిపోదని ఈ ఫలితాలు హెచ్చరిస్తున్నాయి. వార్డు స్థాయి నుండి కమిటీలను బలోపేతం చేయాలి. కేసీఆర్ ప్రత్యక్ష రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనకపోవడం పార్టీకి మైనస్ అవుతోంది. కేవలం కేటీఆర్, హరీష్ రావులపైనే భారం వేయడం వల్ల జిల్లాల్లో పట్టు కోల్పోతున్నారు. కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, ప్రజల సమస్యలపై పోరాటాలు చేయడంలో బీఆర్ఎస్ వెనుకబడిందనే భావన ఉంది.మొత్తానికి, ఈ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ కు ఒక వేక్-అప్ కాల్. రాబోయే ఎన్నికల నాటికైనా పుంజుకోవాలంటే, ఆ పార్టీ తన వ్యూహాలను సమూలంగా మార్చుకోవాల్సిందే. లేదంటే తెలంగాణ రాజకీయాల్లో రెండో స్థానాన్ని కూడా కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది.

**రేవంత్ ట్రాప్ లో గులాబీ టీమ్**

2023 ఎన్నికల్లో ఓటమి తర్వాత నుంచి ఆ పార్టీకి వరుస ఎదురు దెబ్బలు తగులుతూనే ఉన్నాయి. 2024 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీ ఘోరంగా ఓడిపోయింది. ఒక సీటు కూడా పార్లమెంట్లో లేకపోగా ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో కూడా పార్టీ ఓటమిపాలైంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే విషయంలో గులాబీ పార్టీ సరైన వ్యూహాలు రచించలేదు అనే విమర్శలు కూడా వచ్చాయి పంచాయతీ ఎన్నికల్లో సైతం పార్టీ సత్తా చాట లేకపోవడం ఆందోళన కలిగించింది. బలంగా ఉన్న జిల్లాలో కూడా పార్టీ క్యాడర్ అనుకున్న స్థాయిలో ఫలితాలను రాబట్ట లేకపోయింది. ఇక తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంత్రులుగా పనిచేసిన వారి నియోజకవర్గాల్లో కూడా పార్టీ ఓటమి పాలు కావడం అధిష్టానం జీర్ణించుకోలేకపోతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆ పార్టీ ఒకప్పుడు బలంగా కనపడింది. అయితే కాంగ్రెస్ పార్టీ దెబ్బకు ఈ జిల్లాలో పూర్తిగా గులాబీ పార్టీ కనుమరుగైన పరిస్థితి కనపడుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కటంటే ఒక్క మున్సిపల్ స్థానాన్ని కూడా ఆ పార్టీ కైవసం చేసుకో లేకపోయింది.

నిజామాబాద్ జిల్లాలో కూడా ఇదే పరిస్థితి ఆ పార్టీకి ఎదురైంది. నిజామాబాద్ జిల్లాలో కూడా పార్టీ ఖాతా తెరవలేదు. 116 స్థానాల్లో ఎన్నికలు జరిగితే కేవలం 13 స్థానాల్లో మాత్రమే పార్టీ విజయం సాధించడం పట్ల అధిష్టానం తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీని వెనక కారణాలేంటి అనేది పక్కన పెడితే నాయకులను మార్చాల్సిందే అనే అభిప్రాయాలు వినపడుతున్నాయి. పార్టీ నేతలు అందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ ముందుకు వెళ్లడమే మినహా నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయడం లేదని విమర్శలు కూడా ఉన్నాయి. రేవంత్ రెడ్డి చేస్తున్న విమర్శలకు ప్రతి విమర్శలు చేయడం మినహా, క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోలేకపోతున్నారని ఆవేదన కేడర్లో వ్యక్తం అవుతుంది. ఎంతసేపు అధిష్టానం మెప్పుకోసం ప్రయత్నం చేయడం మినహా పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టకపోవడాన్ని కేడర్ జీర్ణించుకోవడం లేదు. కనీసం ఉమ్మడి మెదక్ జిల్లాలో కూడా పార్టీ బలంగా ప్రభావం చూపించలేకపోవడాన్ని కేడర్ తప్పుపడుతోంది.

# దక్షిణ తెలంగాణ ప్రాంతానికి మహర్దశ

హైదరాబాద్, ఫిబ్రవరి 16 దక్షిణ తెలంగాణ ప్రాంతానికి మహర్దశ పట్టనుంది. రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్ త్వరలోనే అందుబాటులోకి రానుంది. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వికారాబాద్- కృష్ణా రైల్వే లైన్ ప్రాజెక్టుపై కీలక అప్డేట్ వచ్చింది. ఈ లైన్‌కు సంబంధించిన డీపీఆర్ తాజాగా రైల్వే బోర్డుకు చేరింది. ఈ మేరకు అధికారులు కసరత్తు మె?దలు పెట్టారు.తెలంగాణ ప్రజలకు గుడ్‌న్యూస్. త్వరలోనే కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి రానుంది. వికారాబాద్- కృష్ణా ప్రతిపాదిత రైల్వే ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక తాజాగా రైల్వేబోర్డుకు చేరింది. దక్షిణ తెలంగాణలోని పలు ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టును కీలకంగా భావిస్తున్నారు. రూ.2,750 కోట్ల అంచనా వ్యయంతో 130.28 కిమీ మేర దీన్ని రూపొందించారు. రైల్వేబోర్డు అనుమతి లభిస్తే ఈ ప్రాజెక్టు త్వరలోనే పట్టాలెక్కుతుంది.వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ ఎలైన్‌మెంట్ మార్పుచేర్పులతో ఖరారైంది. తొలుత దీనిని 120 కిమీ దూరం ఉంటే.. ఎలైన్‌మెంట్ మారాక 130.28 కి.మీ వరకు పెరిగింది. నిర్మాణ వ్యయం, భూసేకరణ ఖర్చులు కలిపితే అయ్యే మొత్తం ఖర్చు, వచ్చే రాబడి మధ్య చాలా అంతరం ఉందని, ఈ ప్రాజెక్టు లాభసాటి కాదని ముందుగా కేంద్రం అభ్యంతరం తెలిపింది. అయితే దక్షిణ తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదం చేస్తుందని రాష్ట్రం చెబుతోంది. ఈ మేరకు ప్రాజెక్టు చేపట్టాలని కేంద్రాన్ని విన్నవించింది. కేంద్రం అభ్యంతరాల నేపథ్యంలో భూసేకరణకయ్యే మొత్తం వ్యయాన్ని భరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇదే విషయాన్ని కేంద్రానికి స్పష్టం చేసింది.ఇటీవల కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ఇటీవల కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ఈ మార్గంలోని టేకల్‌కోడ్‌లో లైమ్ స్టోన్ నిక్షేపాలను గుర్తించామని తెలిపారు. దాంతో పాటు అలాగే సిమెంట్, జౌళి పరిశ్రమల కేంద్రంగా ఈ మార్గాన్ని అభివృద్ధి చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు వివరించారు. తెలంగాణలో మరో కొత్త హైవే అందుబాటులోకి రానుంది. మహబూబ్‌నగర్ నుంచి కర్ణాటక సరిహద్దు గుడబెళ్లూరు వరకు చేపట్టనున్న 4 లైన్ల జాతీయ రహదారి ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ హైవే నిర్మాణానికి రూ.3,175 కోట్ల నిధుల విడుదలకు పచ్చజెండా ఊపింది. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ కేంద్ర కేబినెట్ భేటీ ముగిసింది. ఈ భేటీలో మహబూబ్‌నగర్-గుడబెళ్లూరు 4 లైన్ల హైవే నిర్మాణానికి రూ.3,175 కోట్ల నిధుల చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మొత్తంగా రూ. 1.60 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేబినెట్ భేటీలో ఆమోదం తెలిపారు.ఇక మహబూబ్‌నగర్-గుడబెళ్లూరు ప్రాజెక్టు హైదరాబాద్ - గోవా ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా ఉంది. దీనివల్ల హైదరాబాద్ నుంచి రాయచూర్, మంత్రాలయం, మరియు గోవా వెళ్లే ప్రయాణికులకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. రూ.3,175 కోట్ల వ్యయంతో 80.01 కిలోమీటర్లు హ్యామ్ విధానంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఈ ప్రాజెక్టు చేపట్టనుంది. ఈ రహదారి మహబూబ్‌నగర్ నుంచి మొదలై.. దేవరకద్ర, మరికల్, మఖ్తల్, మాగనూరు మీదుగా గూడెబల్లూరు ( రాయచూర్ సరిహద్దు) వరకు సాగుతుంది. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండటానికి మహబూబ్‌నగర్, దేవరకద్ర, మరికల్, మఖ్తల్, మరియు మాగనూరు పట్టణాల వద్ద ప్రత్యేకంగా బైపాస్ రోడ్లను నిర్మిస్తున్నారు.ప్రస్తుతం ఉన్న 2 లైన్ల రోడ్డును 4 లైన్లుగా మార్చడం వల్ల ప్రయాణ సమయం దాదాపు 1.5 గంటలు తగ్గుతుంది. నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఆర్థిక అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుంది. హైదరాబాద్ నుంచి గోవా వెళ్లే వారికి ఇది అత్యంత వేగవంతమైన మార్గంగా మారుతుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించగా.. టెండర్ల ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. భూసేకరణకు సంబంధించిన నష్టపరిహారం చెల్లింపులు కూడా జరుగుతున్నాయి. ఇక రాష్ట్రంలో మరికొన్ని రోడ్డు ప్రాజెక్టులు కూడా ప్రారంభ దశలో ఉన్నాయి. మన్ననూరు- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు కూడా ప్రారంభం కానున్నాయి. శ్రీశైలం ఆలయానికి దగ్గరగా ఈ కారిడార్ నిర్మించనున్నారు. దీంతో శ్రీశైలం వెళ్లే వారికి సమయంతో పాటు దూరం తగ్గనుంది.అందుకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ అందించారు.ప్రతిపాదిత కొత్త రైలు లైన్ వికారాబాద్ నుంచి కృష్ణా జంక్షన్ వరకు ఉంది.

రైల్వేబోర్డు నుంచి ఆమోదం లభించి.. ప్రాజెక్టు కార్యరూపం దాలిస్తే తెలంగాణలోని పరిగి, కొడంగల్, మక్తల్, నారాయణపేట వంటి ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. అక్కడ పండించే ధాన్యం, పత్తి, మిర్చి వంటి వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, ఎరువుల సరఫరాతో పాటు సిమెంటు, గ్రానైట్ రవాణాతో పారిశ్రామిక అభివృద్ధికి, కొత్త పెట్టుబడులకు చాలా అవకాశం ఉంటుంది. మె?త్తంగా దక్షిణ తెలంగాణకు మహర్దశ పట్టడంతో పాటు రూపురేఖలు మారిపోతాయి.

# కొత్త సమీకరణాలకు తెర లేపిన కమలం

హైదరాబాద్, ఫిబ్రవరి 16 తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేపాయి. ప్రధానంగా భారతీయ జనతా పార్టీ సాధించిన ప్రగతి ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతుండగా, క్షేత్రస్థాయిలో ఇంకా ఎదుర్కోవాల్సిన సవాళ్లను కూడా స్పష్టం చేస్తోంది. గతంతో పోలిస్తే ఓట్ల శాతం, సీట్ల సంఖ్య గణనీయంగా పెరగడం ద్వారా కమలనాథులు తమ పట్టును నిరూపించుకున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీజేపీ తన బలాన్ని చాటుకోగా, దక్షిణాది జిల్లాల్లో మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది.ఈ ఎన్నికల్లో బీజేపీ సాధించిన అతిపెద్ద విజయం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో బీజేపీ ఇక్కడ చరిత్ర సృష్టించింది. గతంలో కేవలం 13 స్థానాలకే పరిమితమైన పార్టీ, ఈసారి ఏకంగా 30 స్థానాలను కైవసం చేసుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. స్వతంత్ర అభ్యర్థులు, ఇతర పార్టీల మద్దతుతో మేయర్ పీఠాన్ని దక్కించుకునే దిశగా అడుగులు వేస్తోంది. బండి సంజయ్ తన కంచుకోటలో సత్తా చాటడం పార్టీకి జాతీయ స్థాయిలోనూ గుర్తింపునిచ్చింది.రాష్ట్రంలోని ఆరు ప్రధాన కార్పొరేషన్లలో మహబూబ్‌నగర్ మినహా బీజేపీ, బీఆర్ఎస్ కంటే మెరుగైన ఫలితాలు సాధించడం విశేషం. ఈ ఆరు కార్పొరేషన్లలోని 354 డివిజన్లకు గాను బీజేపీ 69 స్థానాలు గెలుచుకోగా, బీఆర్ఎస్ 48 స్థానాలకే పరిమితమైంది. ప్రతిపక్ష హోదాలో ఉన్న బీఆర్ఎస్ కంటే బీజేపీ అత్యధిక స్థానాలను గెలుచుకోవడం ఆసక్తికరంగా మారింది.బీజేపీ గత ఎన్నికలతో పోలిస్తే తన గ్రాఫ్‌ను గణనీయంగా పెంచుకుంది. గతంలో 239 వార్డుల్లో గెలిచిన బీజేపీ, ఈసారి సుమారు 350 వార్డుల్లో విజయం సాధించింది. గత ఎన్నికల్లో 13 శాతంగా ఉన్న ఓట్ల శాతం, ఈసారి 20 శాతానికి పైగా పెరిగింది. గతంలో ఆమన్‌గల్, మక్తల్‌కే పరిమితమైన చైర్మన్ పదవులు, ఈసారి ఆదిలాబాద్, నారాయణపేట, మెట్‌పల్లి, రాయికల్ వంటి చోట్ల దక్కించుకునే అవకాశం ఏర్పడింది.పార్టీకి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, వారి నియోజకవర్గాల్లో ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఆదిలాబాద్ లో పాయల్ శంకర్ ఆధ్వర్యంలో 49 వార్డుల్లో 21 స్థానాలు గెలిచి, ఎక్స్-అఫీషియో సభ్యుల మద్దతుతో చైర్మన్ పీఠానికి చేరువయ్యారు. కామారెడ్డిలో ఎమ్మెల్యే కె.వెంకటరమణారెడ్డి తన పట్టు నిలుపుకున్నారు. 18 స్థానాలు సాధించారు. నిర్మల్ లో ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నియోజకవర్గంలో 13 స్థానాలకే పరిమితం కావడం కొంత నిరాశ కలిగించింది. ఆర్మూర్, భైంసా, సిర్పూర్‌లలో పార్టీ ఆశించిన స్థాయిలో సీట్లు సాధించలేకపోయింది.

# సచివాలయాన్ని చేరుకున్న బిల్ గేట్స్





అమరావతి గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ సోమవారం రాష్ట్ర సచివాలయానికి చేరుకున్నారు. గేట్స్ బృందానికి మొదటి బ్లాక్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రులు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గేట్స్ కు మంత్రులను పరిచయం చేసారు.

# బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు ఆత్మీయ స్వాగతం

## హాలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..? అంటూ సీఎం చంద్రబాబును పలకరించిన బిల్ గేట్స్

## మంత్రులను బిల్ గేట్స్‌కు పరిచయం చేసిన సీఎం చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి 16: హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..? ఇదీ సీఎం చంద్రబాబును ఉద్దేశించి బిల్ గేట్స్ పలకరింపు. సోమవారం ఏపీలో పర్యటించేందుకు వచ్చిన గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి చేరుకున్నారు. సచివాలయం మొదటి బ్లాకు వద్ద బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వాగతం పలికారు. చంద్రబాబును చూడగానే.. బిల్ గేట్స్ ఆత్మీయంగా పలకరించారు. హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ అంటూ సీఎం చంద్రబాబును బిల్ గేట్స్ అడిగారు. ఆ తర్వాత తన మంత్రివర్గ సహచరులను, సీఎస్ విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి పరిచయం చేశారు. అంతకుముందు గన్నవరం విమానాశ్రయంలో బిల్ గేట్స్‌ను మంత్రి నారా లోకేష్ రిసీవ్ చేసుకున్నారు. విమానాశ్రయం వద్ద బిల్ గేట్స్‌కు స్వాగతం పలికిన బృందంలో మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సత్యకుమార్, కృష్ణా జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఉన్నారు.

# ఆంధ్ర భోజుడు, విజయనగర సామ్రాజ్య చక్రవర్తి "శ్రీ కృష్ణదేవ రాయలు"

## -నేడు ఆయన జయంతి



శ్రీ కృష్ణదేవ రాయలు అత్యంత ప్రసిద్ధ విజయనగర సామ్రాజ్య చక్రవర్తి. సాళువ నరసనాయకుడి వద్ద మహాదండనాయకుడుగా పనిచేసిన తుళువ నరసనాయకుని మూడవ కుమారుడు శ్రీకృష్ణదేవరాయలు. నరసనాయకుడు పెనుకొండలో ఉండగా, రెండవ భార్య నాగలాంబకు 1471 జనవరి 17న జన్మించాడు కృష్ణదేవరాయలు. ఈయన పాలనలో విజయనగర సామ్రాజ్యము అత్యున్నతస్థితికి చేరుకున్నది. కృష్ణరాయలను తెలుగు మరియు కన్నడ ప్రజలు భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తులలో ఒకడిగా అభిమానిస్తారు. సాహిత్యములో ఈయన ఆంధ్ర భోజుడుగా మరియు కన్నడ రాజ్య రమారమణగా కీర్తించబడినాడు. రాయలకు ప్రధాన మంత్రి తిమ్మరుసు. శ్రీకృష్ణదేవరాయలు సింహాసనం అధిష్ఠించడానికి తిమ్మరుసు చాలా దోహదపడడినాడు. కృష్ణరాయలు తిమ్మరుసును పితృసమానునిగా గౌరవించి "అప్పాజీ" (తండ్రిగారు) అని పిలిచేవాడు.రాయలు, తుళువ నరస నాయకుని రెండవ భార్య అయిన నాగలాంబ (తెలుగు ఆడపడుచు) కుమారుడు. ఇతను ఇరవై సంవత్సరాల వయసులో ఫిబ్రవరి 4, 1509న విజయనగర రత్నసింహాసనాన్ని అధిష్ఠించాడు. ఇతని పట్టాభిషేకానికి అడ్డురానున్న అచ్యుత రాయలు నూ, వీర నరసింహ రాయలు నూ, అనుచరులనూ తిమ్మరుసు సుదూరంలో ఉన్న దుర్గములలో బంధించాడు. రాయలు తల్లి నాగలాంబ గండికోటను పాలించిన పెమ్మసాని నాయకులు ఆడపడచు. 240 కోట్ల వార్షికాదాయము ఉంది. రాయలు విజయనగరాధీశులందరిలోకీ చాలా గొప్పవాడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, సైనికాధికారి, భుజబల సంపన్నుడు, ఆర్థిక వేత్త, మత సహనము కలవాడు, వ్యూహ నిపుణుడు, పట్టిన పట్టు విడువని వాడు, కవి పోషకుడు, రాజ్య నిర్మాత మొదలగు సుగుణాలు కలవాడు. ఇతను దక్షిణ భారతదేశం మొత్తం ఆక్రమించాడు. కృష్ణదేవరాయలు స్వయంగా కవిపండితుడు కూడా కావడంతో ఇతనికి సాహితీ సమరాంగణ సార్వభౌముడు అని బిరుదు. ఈయన స్వయంగా సంస్కృతంలో జాంబవతీ కళ్యాణము, మదాలసాచరితము, సత్యవధూపరిణయము, సకలకథాసారసంగ్రహము, జ్ఞానచింతామణి, రసమంజరి తదితర గ్రంథములు, తెలుగులో ఆముక్తమాల్యద లేక గోదాదేవి కథ అనే గ్రంథాన్ని రచించాడు. "తెలుగదేల యన్న దేశంబు తెలుగేను తెలుగు రేడ నేను తెలుగొకొండ ఎల్ల జనులు వినగ ఎరుగవే బాసాడి దేశభాష లందు తెలుగు లెస్స" అన్న పలుకులు రాయలు వ్రాసినవే. రాయల ఆస్థానానికి భువన విజయము అని పేరు. భువనవిజయంలో అల్లసాని పెద్దన, నంది తిమ్మన, ధూర్జటి, మాదయ్యగారి మల్లన (కందుకూరి రుద్రకవి), అయ్యలరాజు రామభద్రుడు, పింగళి సూరన, రామరాజభూషణుడు (భట్టుమూర్తి), తెనాలి రామకృష్ణుడు అనే ఎనిమిది మంది కవులు ఉండేవారని ప్రతీతి. వీరు అష్టదిగ్గజములుగా ప్రఖ్యాతి పొందారు."తెలుగదేల యన్న దేశంబు తెలుగేను,తెలుగు వల్లభుండ తెలుగొకండ,యెల్ల నృపులు గొలువ యెఱుగ వే బాసాడి,దేశ భాషలందు తెలుగు లెస్స.."అని మన తెలుగు భాషను కీర్తించిన తెలుగు వల్లభుడు, ఆంధ్ర భోజుడు,విజయనగర సామ్రాజ్య చక్రవర్తి, సాహితీ సమరాంగణ చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయలు. కృష్ణదేవ రాయలు తక్కిన విజయనగర రాజులలాగే వైష్ణవుడు. కానీ పరమతసహనశీలుడు. అనేక వైష్ణవాలయాలతో పాటు శివాలయాలను నిర్మించాడు. అంతేకాక ధూర్జటి, నంది తిమ్మన వంటి పరమశైవులకు కూడా తన సభలో స్థానం కల్పించాడు. అనేక దాన ధర్మాలు చేసాడు. ముఖ్యంగా తిరుమల శ్రీనివాసులకు పరమ భక్తుడు, సుమారుగా ఏడు పర్యాయములు ఆ దేవదేవుని దర్శించి, అనేక దానధర్మాలు చేశాడు. ఇతను తన కుమారునికి తిరుమల దేవ రాయలు అని, కుమార్తెకు తిరుమలాంబ అని పేర్లు పెట్టుకున్నాడు. కృష్ణదేవ రాయలు చెన్నకేశవస్వామి వారి దేవాలయం కట్టించాడు. కృష్ణదేవ రాయలుకు తిరుమల దేవి, చిన్నాదేవి ఇద్దరు భార్యలని లోక విదితము. కానీ, ఆముక్తమాల్యద ప్రకారం ఈయనకు ముగ్గురు భార్యలు (తిరుమలాదేవి, అన్నపూర్ణ, కమల). కృష్ణదేవరాయలు విజయనగర సామంతుడైన శ్రీరంగపట్నం రాజు కుమార వీరయ్య కూతురు తిరుమలాదేవిని 1498లో వివాహం చేసుకున్నాడు. పట్టాభిషిక్తుడైన తర్వాత రాజనర్తకి అయిన చిన్నాదేవిని వివాహమాడాడని ప్రతీతి. ప్రతాపరుద్ర గజపతిని ఓడించి, ఆయన కూతురైన తుక్కా దేవిని మూడవ భార్యగా స్వీకరించాడటనటానికి చారిత్రకాధారాలున్నాయి. ఈమెనే కొందరు లక్ష్మీదేవి అని, జగన్మోహిని అని కూడా వ్యవహరించారు. చాగంటి శేషయ్య, కృష్ణరాయలకు అన్నపూర్ణమ్మ అనే నాలుగవ భార్య ఉందని భావించాడు. కానీ, చిన్నాదేవే అన్నపూర్ణమ్మ అని కొందరి అభిప్రాయం. డొమింగో పేస్ ప్రకారం కృష్ణరాయలకు పన్నెండు మంది భార్యలు. కానీ అందులో తిరుమలాదేవి, చిన్నాదేవి, జగన్మోహిని ప్రధాన రాణులని చెప్పవచ్చు.అయితే శాసనాల్లో ఎక్కువగా ప్రస్తావించబడిన తిరుమలాదేవి పట్టపురాణి అయిఉండవచ్చని చరిత్రకారుల అభిప్రాయం ఇద్దరు కుమార్తెలు, వారిలో పెద్ద కూతురు తిరుమలాంబను ఆరవీడు రామ రాయలకు, చిన్న కూతురును రామ రాయలు సోదరుడైన తిరుమల రాయలుకు ఇచ్చి వివాహం చేసాడు. ఒక్కడే కొడుకు, తిరుమల దేవరాయలు. ఇతనికి చిన్న తనంలోనే పట్టాభిషేకం చేసి, తానే ప్రధానిగా ఉండి రాజ్యవ్యవహారాలు చూసుకునేవాడు. కాని దురదృష్టవశాత్తూ తిరుమల దేవ రాయలు 1524లో మరణించాడు. ఈ విషయంపై కృష్ణ దేవ రాయలు తిమ్మరుసును అనుమానించి, అతనిని గ్రుడ్డివానిగా చేసాడు. తానూ అదే దిగులుతో మరణించినాడని ఓ అభిప్రాయము. మరణానికి ముందు చంద్రగిరి దుర్గమునందున్న సోదరుడు, అచ్యుత రాయలును వారసునిగా చేసాడు. శ్రీ కృష్ణ దేవరాయలు మతము దృష్ట్యా విష్ణు భక్తుడు అని అయన వ్రాసిన ఆముక్తమాల్యద తెలుపుచున్నది. అయితే శ్రీ కృష్ణ దేవరాయలు ఏ కులానికి చెందినవాడు అనే విషయంపై సాహిత్యవేత్తల్లోను, చరిత్రకారుల్లోను భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. శ్రీ కృష్ణ దేవరాయల తండ్రియైన తుళువ నరస నాయకుడు బంటు అనే నాగవంశపు క్షత్రియ కులానికి చెందినవాడని కొన్ని చరిత్ర పుస్తకాలు తెలుపుచున్నవి. శ్రీ కృష్ణ దేవరాయల తల్లి పేరు నాగలాదేవి. ఆముక్తమాల్యదలోని 19వ పద్యము ప్రకారము శ్రీ కృష్ణ దేవరాయలు చంద్రవంశమునకు చెందినవాడని, 22-23-24 పద్యాల ప్రకారం శ్రీ కృష్ణ దేవరాయల ముత్తాత అయిన తిమ్మరాజు యయాతి వంశస్థుడు అని తెలుస్తున్నది. కొన్ని సాహిత్య పుస్తకాల్లో శ్రీకృష్ణదేవరాయలు కురుబ యాదవుడని రచయితలు వ్రాశారు. ఇందుకు అష్ట దిగ్గజాలలో ఒకరైన తిమ్మన రచించిన పారిజాతాపహరణంలో, శిలాశాసనాలలో లిఖించబడినది. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన పాలకుడు శ్రీ కృష్ణదేవరాయులు మరణంపై ఆది నుంచి అనుమానాలే. ఆయన గతించిన తేదీపై ఎలాంటి క్లారిటీ లేదు. కానీ తాజాగా కర్నాటకలోని ఓ చారిత్రక శాసనంలో కృష్ణదేవరాయల మరణతేదీపై సందిగ్ధం వీడింది. కర్ణాటకలోని తుమకూర్ జిల్లాలోని ఒక ఆలయంలో బయటపడ్డ శాసనం. ఈ శాసనం ప్రకారం కృష్ణదేవరాయలు అక్టోబర్ 17,1529న తుదిశ్వాస విడిచారని తేలింది.

# బ్రిటీష్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాట వీరుడు వాసుదేవ బలవంత్ ఫడ్కే

## -నేడు ఆయన వర్ధంతి



బ్రిటీష్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాట వీరుడు వాసుదేవ బలవంత్ ఫడ్కే 4 నవంబర్ 1845 న జన్మించారు. ఆయన వ్యవసాయ కుటుంబానికి చెందిన వాడు. వీరి కుటుంబం అత్యంత దురవస్థ అనుభవిస్తూ ఉండేది. స్వరాజ్య సాధనే పరిస్థితులు మెరుగు పరుచుకుందుకు మార్గమని ఫడ్కే తలచారు.1876 -77 సంవత్సరంలో మహారాష్ట్రలో అత్యంత భయంకరమైన కరువు తాండవించింది. వేలకొలది ప్రజలు ఆకలితో అలమటిస్తూ మరణించారు.మరోపక్క ఆ పంటను చేజిక్కించుకున్న తెల్లదొరలు, మరణాలను ఏమాత్రం పట్టించుకోలేదు. ఇది వాసుదేవ్ బలవంత్ ఫడ్కే భరించలేకపోయారు. అతని మనసు కుతకుత లాడింది. మహారాష్ట్రలోని కోలీలు ,భీల్ లు, ధంగారులు తెగల వారిని కూడగట్టుకొని ఒక తిరుగుబాటు సేనను తయారుచేసి దానికి " రామోషి" అని పేరు పెట్టారు. వారంతా ఏకమై బ్రిటిష్ పరిపాలన అంతం చేయడానికి సాయుధ పోరాటాన్ని సాగించారు. మొట్ట మొదట వీరు ధనవంతులైన బ్రిటిష్ వ్యాపారవేత్తల పై దాడులకు పూనుకున్నారు.ఇలా సాయుధపోరాటానికి అవసరమైన ధనం సంపాదించడానికి ప్రయత్నించారు. ఫడ్కే తన డైరీలో "ఈ దేశ ప్రజలందరూ నాలాగా భరతమాత ముద్దుబిడ్డలే. వారంతా అలమటిస్తూంటే, ఏమీ పట్టనట్టుగా జీవించడమనే ఊహే నాకు భయంకరమైనది. వారికి స్వతంత్రం ఇవ్వడం కోసం, అవసరం అయితే నా జీవితాన్ని త్యాగం చేస్తాను" అని రాసుకున్నారు. ఫడ్కే ఉద్యమ ప్రభావం చూసి బ్రిటిష్ ప్రభుత్వం చాలా ఇరకాటంలో పడింది. ఫడ్కేను పట్టుకునేందుకు వలను పన్నారు. బొంబాయి ప్రభుత్వ గవర్నర్ అయిన సర్ రిచర్డ్ టెంపుల్ ఫడ్కేను చంపిన లేక బంధించిన వారికి 5వేల రూపాయల బహుమతిని ప్రకటించారు. దీనికి జవాబుగా బొంబాయి గవర్నర్ సర్ రిచర్డ్ టెంపుల్ తలను తెచ్చిన వారికి పదివేల బహుమతి ఇస్తానని మరో ప్రకటన చేశాడు ఫడ్కే. ఫడ్కేను పట్టుకునేందుకు ప్రభుత్వం తన ప్రయత్నాలను వేగవంతం చేసింది.నిజాం ప్రభుత్వం, బ్రిటిష్ ప్రభుత్వం రెండూ ఫడ్కేను పట్టుకునేందుకు వెంటాడుతూనే ఉన్నాయి. అదే సమయంలో ఫడ్కే నిజాం రాజ్యానికి చేరుకున్నాడు . ఒక రోజు మొత్తం పరిగెడుతూనే ఉండడం వల్ల చాలా అలసిపోయి ఉన్న ఫడ్కేకు జ్వరం కూడా వచ్చింది. హైదరాబాదులోని కలాడిగిన తాలూకాలోని ఒక పల్లెటూరికి చేరారు. విశ్రాంతి కోసం దేవి మందిరంలో పడుకున్నారు. జ్వరంతో స్పృహతప్పిన స్థితిలో ఉన్నారు. అతనిని వెంటాడుతూ బ్రిటిష్ ఆర్మీ మేజర్ డయనిల్ అక్కడికి చేరుకున్నాడు. తన బలగాలను అక్కడ మోహరించి, ఫడ్కే గుండెలపై తంతూ, మెడ మీద కాలు పెట్టి ఫడ్కే, ఇప్పుడు నీకు ఏం కావాలి అని అడిగాడు.నీతో యుద్ధం చేద్దామనుకుంటున్నాను అని సమాధానం చెప్పాడు ఫడ్కే. కానీ అందుకు ఒప్పుకోని డానియల్ అతనికి బేడీలు వేసి పూనా తీసుకొని వెళ్ళాడు. ఫడ్కేను అక్కడ నుంచి ఆడిన్ కారాగారానికి తరలించారు. కానీ ఫడ్కే 13తేది ఫిబ్రవరి 1883 న అక్కడ నుంచి తప్పించుకున్నారు. అయితే ఆ తరువాత అతి కొద్ది కాలంలోనే తిరిగి పట్టుబడ్డారు. అప్పుడు వాసుదేవ్ బలవంత్ ఫడ్కే ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్ష కారణంగా 17 ఫిబ్రవరి 1883 న ఫడ్కే తన తుది శ్వాస విడిచారు.

## పురుషామృగ వాహనంపై శ్రీ సోమస్కందమూర్తి

తిరుపతి, 2026 ఫిబ్రవరి 16 తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదో రోజైన సోమవారం ఉదయం కామాక్షి సమేత శ్రీ సోమస్కందమూర్తి పురుషామృగ వాహనంపై అనుగ్రహించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. విశేషంగా భక్తులు వాహన సేవకు విచ్చేసి కర్పూర హారతులు సమర్పించారు.కాగా అర్ధరాత్రి 12 నుండి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహించారు. ఉదయం సుప్రభాతం అనంతరం అభిషేకం చేశారు. ఉదయం 8 గంటల నుండి భక్తులకు సర్వదర్శనం ప్రారంభమైంది. ఉదయం 11 గంటల నుండి స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధం, పన్నీరు, విభూదితో స్నపనం నిర్వహించారు.

## అంత కష్టపడి ఓట్లు వెపిస్తే ఎలా అమ్ముడు పోతాడు

రంగారెడ్డి మేమంత కష్టపడి ఓట్లు వేసి గెలిపిస్తే ఎట్లా అమ్ముడు పోతాడని బీఆర్ఎస్ కౌన్సిలర్ పత్య నాయక్ పై ఓటర్లు మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీకి అమ్ముడుపోయిన బీఆర్ఎస్ కౌన్సిలర్ పై మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ బీజేపీకి అమ్ముడుపోయిన బీఆర్ఎస్ కౌన్సిలర్ పత్య నాయక్ డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ నినాదాలు చేసారు. బీఆర్ఎస్ పార్టీకి చైర్మన్ పీఠం దక్కకుండా కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు అయ్యాయని ఆరోపించారు. అందోళనకు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు, ఓటర్లు తరలివచ్చారు. పోలీసులు బీఆర్ఎస్ నాయకులు పంపించే ప్రయత్నం చేసారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వివాదం జరిగింది.

### కౌన్సిలర్ ఆకుల యాదగిరి మిస్సింగ్

ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 2వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల యాదగిరి నీ కిడ్నాప్ చేశారు అంటూ కుటుంబ సభ్యులు ఆందోళన కు దిగారు. తన భర్త ఎక్కడ ఉన్నాడో చెప్పాలంటూ భార్య, కొడుకు కంట తడిపెట్టారు. ప్రమాణస్వీకారానికి గైర్హాజరు కావడంతో కుటుంబసభ్యులు మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన వ్యక్తం చేసారు. మరొవైపు, ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత రెడ్డి మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లతో ప్రమాణస్వీకారం చేయించారు.

## రెండుగా చీలిన కాంగ్రెస్ పార్టీ

మహబూబ్ నగర్ కార్పొరేషన్ మేయర్ పీఠం కోసం కాంగ్రెస్ రెండుగా చీలింది. ఈ నేపథ్యంలో పోలీసులు కాంగ్రెస్ నేత, మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్ను అరెస్ట్ చేసారు. అనంద్ గౌడ్ భార్య ప్రసన్న మేయర్ పీఠంపై ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలో మేయర్ పదవి ఇవ్వకుండా ఆనంద్ గౌడ్ను శంషాబాద్లో అరెస్ట్ చేసారతు. ఆనంద్ గౌడ్ అడ్డు తొలగించుకొని డిప్యూటీ మేయర్గా చక్రం తిప్పాలని కార్పొరేటర్ సురేందర్ రెడ్డి చూస్తున్నారని ప్రసన్న ఆరోపణ.

## బీఆర్ఎస్ కౌన్సిలర్ ను అడ్డుకున్న పోలీసులు

జనగామ మున్సిపాలిటీలో పోలీసుల ఓవర్ యాక్షన్ శృతి మించింది. బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ హఫీజ్ ఫాతిమాను మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఆమె కిడ్నాప్ అయిందని వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని, ఆమెను అడ్డుకునేందుకు పోలీసుల ప్రయత్నం చేసారు. తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని, తాను బీఆర్ఎస్ పార్టీలోనే గెలిచానని, ఆ పార్టీకి మద్దతు ఇస్తానని తెలిపింది, బలవంతంగా పోలీసులను దాటుకుని కార్యాలయం లోపలికి వెళ్లింది.

# బీఎస్పీ నిరసన

హైదరాబాద్ రాజ్యాంగ బద్ధంగా ఎన్నికల్లో గెలిచిన బహుజన సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) అభ్యర్థులను అధికార పార్టీ అక్రమ పద్ధతిన ఎత్తుకెళ్లాడాన్ని నిరసిస్తూ, ట్యాంక్ బండ్ పై ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు ఆ పార్టీ నాయకులు ఆందోళనకు దిగారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దౌర్జన్య పాలనను కొనసాగిస్తూ . రాజ్యాంగంను అపహస్యం చేస్తున్నారని... బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ ఆరోపించారు.
మున్సిపల్ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లా అలియా బాద్ 18వ వార్డు కౌన్సిలర్ వెంకటేష్, మెదక్ మున్సిపల్ 17వ వార్డు నుంచి గెలుపొందిన కౌన్సిలర్ అరుణను... మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కిడ్నాప్ చేసినట్లు వెల్లడించారు. తమ పార్టీ గుర్తు నుంచి గెలిచిన కౌన్సిలర్ లను బలవంతంగా బెదిరింపులకు పాల్పడి... కౌంటింగ్ సెంటర్ నుంచి ఎత్తుకెళ్లడం దారుణమన్నారు. తమ పార్టీ నుంచి విప్ కూడా జారీ చేసినట్లు... ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయంగా తమ కౌన్సిలర్ ను అప్పజెప్పాలని కోరారు.

# బంగాళాఖాతంలోఅల్పపీడనం.. నెలాఖరున వర్షాలు

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సోమవారం అల్పపీడనంగా మారింది.. దీని ప్రభావంతో ఈనెల 25 నుంచి 28 వరకు తెలంగాణ, ఏపీలో మోస్తరు వర్షాలు కురిసేఅవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు ఏపీ రాష్ట్రంలో చలి తీవ్రత తగ్గి పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రత 30 డిగ్రీలు దాటగా, నెలాఖరుకు గరిష్ఠంగా 40 డిగ్రీలకు చేరే సూచనలున్నాయని అధికారులు హెచ్చరించారు.


## అధికారులతో ఎంపి చామల వాగ్వాదం

జనగామ మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికను ఆపాలంటూ అధికారులతో కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వాగ్వివాదానికి దిగారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ హాఫిజ్ ఫాతిమా హాజరైనా మిస్సింగ్ కేసు నమోదైందంటూ చామల వాదించారు. దం కోరం సభ్యులు అందరూ హాజరైనందుకు ఎన్నిక ఆపడం కుదరదంటూ అధికారులు ఎంపి చామలకు తేల్చిచెప్పారు. 28వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ హాఫిజ్ ఫాతిమాపై మిస్సింగ్ కంప్లైంట్ నమోదైందని, ఎన్నిక వారం రోజులు వాయిదా వేయాలంటూ పోడియం ముందుకు వెళ్లి ప్రొసీడింగ్ అధికారితో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వాదించారు. నిబంధనల ప్రకారం కోరం మొత్తం హాజరైన నేపథ్యంలో చైర్మెన్, వైస్ చైర్మన్ ఎన్నికను వాయిదా వేయలేమంటూ ప్రొసీడింగ్ అధికారులు తేల్చిచెప్పారు.

# యువత క్రీడల్లో రాణించాలి.

కమాన్ పూర్ యువత క్రీడల్లో రాణించాలి అని కమాన్ పూర్ మండలం పెంచికలపేట గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అయిలవైన మల్లేష్ అన్నారు. పెంచికల్పేట గ్రామంలో ఆదివారం రాత్రి శివరాత్రి సందర్భంగా సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ను ఏర్పాటు చేశారు.శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పిడుగు రాజు,విష్ణు,రాఖీ పెగడపల్లి,ఇరుగురాల శ్రీధర్ ఆధ్వర్యంలో ఐలవేని మల్లేష్ టోర్నమెంట్ స్పాన్సర్ గా వ్యవహరించిన నైట్ సర్కిల్ క్రికెట్ టోర్నీలో విజేతలుగా పిడుగు రాజు కెప్టెన్ గా వ్యవహరించిన టీం అనవేన మహేష్, అనవేన రవి,కుంభం మధు, కలవేన ప్రశాంత్,ధబ్బేట శేషు, అనవేన రవి మొదటి విజేతలుగా, మరియు రాఖీ పెగడపల్లి కెప్టెన్ గా వ్యవహరించిన టీం ఇరుగురాల శ్రీధర్,రోహిత్,చక్రి, బానేశ్, అనవేన వేణు,మనోహర్,పల్లె ఈశ్వర్ రన్నరప్ విజేతలుగా నిలిచారు.టోర్నీ లో గెలిచిన విజేతలకు టోర్నీ స్పాన్సర్ గా వ్యవహరించిన ఐలవేన మల్లేష్ మనీ ప్రైజ్ అమౌంట్ తో పాటు ట్రోఫీ లు అందచేసి కృతజ్ఞతలు తెలియచేశారు.అలాగే టోర్నీలో పాల్గొన్న టీం సభ్యులు అందరు మరియు నిర్వాహులు ఇటువంటి టోర్నీకి స్పాన్సర్ గా వ్యవహరించి యువతను క్రీడాకారులను ప్రోత్సహించినందుకు ఐలవేన మల్లేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు.

# ఎంపి కావ్యపై ఎన్నికల సంఘానికి పిర్యాదు




హైదరాబాద్ కాంగ్రెస్ ఎంపీ కడియం కావ్య డబుల్ ఓట్లపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ సభ్యురాలు లలితా రెడ్డి మాట్లాడుతూ వరంగల్ ఎంపీగా కావ్య.. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్లో ఎక్స్ అఫిషియో మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేసి, మళ్ళీ తొర్రూరులో ఎక్స్ అఫిషియో మెంబర్ గా నమోదు చేయించుకున్నారు. ఇది ఎన్నిక కోడ్ ఉల్లంఘనలకు విరుద్ధం. దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ కు ఫిర్యాదు చేశాం. ఈ విషయంలో కచ్చితంగా చర్యలు తీసుకోవాలని కోరామని అన్నారు.

30 రోజుల ముందే నోటీస్ ఇవ్వాలి. కానీ అలా చేయకుండా ఒకటి రెండు రోజుల్లోనే నమోదు చేయించుకుని ఓటు వేయడానికి సిద్ధం అయ్యింది. ఇది న్యాయ పరంగా చెల్లదని అన్నారు.

బీఆర్ఎస్ నేత కిషోర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది. కావ్యకి వరంగల్ మున్సిపాలిటీలో ఓటు ఉన్నా.. మళ్ళీ రెండో ఓటు తొర్రూరులో వేయడానికి సిద్ధపడుతున్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధం. రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరుగుతున్నారు, ఇక్కడేమో కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. దీనిపై ఎన్నికల కమిషన్ కచ్చితంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# మంథని మున్సిపల్ చైర్మన్ గా ఓడ్నాల శ్రీనివాస్

## -వైస్ చైర్మన్ గా ముస్కుల సహేందర్ రెడ్డి

## -ప్రమాణస్వీకారం చేయించిన అధికారులు





మంథని మున్సిపల్ నూతన చైర్మన్ గా ఓడ్నాల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. సోమవారం మంథని మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లతో ప్రొసీడింగ్ అధికారి, మంథని ఆర్డీవో సురేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. మున్సిపల్ చైర్మన్ గా ఓడ్నాల శ్రీనివాస్ ను కౌన్సిలర్లు మద్దికట్ల స్రవంతి, మారుపాక నిహారిక లు ప్రతిపాదించగా, వైస్ చైర్మన్ గా ముస్కుల సహేందర్ రెడ్డిని ప్రతిపాదకులుగా కుర్ర లింగయ్య, పెంటరి రాజు లు ప్రతిపాదించారు. మున్సిపల్ చైర్మన్ పదవికి, వైస్ చైర్మన్ పదవికి ఒక్కొక్క నామినేషన్ రావడంతో వీరు ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. వీరితో నూతన చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా ప్రొసీడింగ్ అధికారి, మంథని ఆర్డీవో సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్ ప్రమాణ స్వీకారం చేయించారు.

# అదే తీరు...అదే జోరు..!

## చాపకింద నీరులా కల్తీ మద్యం...?
## చిన్న బ్రాండ్లే లక్ష్యంగా కల్తీ...సీల్, క్యాప్ ఉన్నది ఉన్నట్లే...
## సిండికేట్ ముసుగులో అక్రమ తతంగం...?
## మద్యం ప్రియుల ఆరోగ్యాలను హరిస్తున్న స్పిరిట్..మద్యం ప్రవాహం పై జోరుగా చర్చ...జాడ లేని "ఆ" శాఖ.. అధికారులు ఎక్కడ..?సామాజిక సేవకులు కర్నె బాబురావు


భద్రాద్రి కొత్తగూడెం మద్యపానం ఆరోగ్యానికి హానికరం అన్నమాట చాటున మద్యం ప్రియుల ఆరోగ్యాలకు మరింత చేటు అయ్యేలా చిన్న బ్రాండ్లే లక్ష్యంగా అశ్వాపురంలో కల్తీ దందాకు సిండికేట్ ముసుగులో కొందరు అక్రమార్కులు తెరలేపారని, సామాజిక సేవకులు కర్నె బాబురావు ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ,డబ్బు అక్రమ సంపాదనే లక్ష్యంగా పావులు కదుపుతూ మద్యం బాటిళ్లలో కల్తీ చేస్తూ కొందరు,మద్యం బ్రాండ్లలో స్పిరిట్, కలుపుతూ నయా దందాకు తెరలేపారన్నారు. క్వాటర్ సీసా మొదలు ఫుల్ బాటిళ్ల వరకు యథేచ్ఛగా మద్యాన్ని కల్తీ చేస్తూ లిక్కర్ మాఫియా లక్షల్లో ఆర్జిస్తున్నారన్న చర్చ డివిజన్ వ్యాప్తంగా వ్యక్తం అవుతోందన్నారు. ముఖ్యంగా మద్యం కల్తీకి సంబంధించి చిన్న బ్రాండ్లు, ఎక్కువ అమ్మకాలు జరిగే మద్యం బాటిళ్లను అక్రమార్కులు ఎంచుకుంటున్నారని,ఆ మండల కేంద్రంగా రాయల్ స్టాగ్, ఐబీ, ఎమ్ హెచ్, మొదలుకుని సిగ్నేచర్, బ్లెండర్స్ ప్రైడ్ వరకు అందుబాటులో లేవనే ఆరోపణలు ఉన్నాయన్నారు. ఓవైపు కొన్ని బ్రాండ్లను వైన్ షాపులో పూర్తిగా దొరక్కుండా చేసి, బెల్ట్ షాపులకు తరలించి ఆ బ్రాండ్లపై భారీగా ఆదాయాన్ని సొమ్ముచే సుకుంటున్న సిండికేట్ మాఫియా మరో వైపు వైన్ షాపులలో నౌకరి నామా లేకుండా ఓ విలేకరి కౌంటర్లో కూర్చొని, ఆయన ప్రొద్దు బలం తోనే ఇదే బ్రాండ్లను దొడ్డి దారిలో బెల్ట్ షాపులకు విక్రయించి ఆ బ్రాండ్లపై భారీగా ఆదాయాన్ని పొందుతుంతరన్నారరు. ఇలా రెండు వైపులా ఆదాయాన్ని పొందిన వైన్ షాప్ నిర్వాహకులు ధన దాహం చాలదు అన్నట్టుగా వ్యవహరిస్తూ సిండికేట్గా ఏర్పడిన సదరు వ్యక్తు లు కల్తీ సరుకును బెల్ట్ షాపులకు తరలించి, విక్రయాలు జరుపుతూరనివిమర్శించారువిటి కల్తీకి బెల్ట్ షాపులలో ఎవరూ పెద్దగా ఫిర్యాదులు చేయరన్న ధైర్యంతో నిస్సి గ్గుగా కల్తీకి పాల్పడుతున్నా రని, నిత్యం మద్యం సేవించే మందు బాబులు మద్యంలో తేడాను గమనించి సదరు బెల్ట్ షాపు నిర్వాహకులతో గొడవలకు దిగుతున్న సందర్భాలు అనేకం ఇటీవల కాలంలో చోటుచేసుకుంటున్నాయన్నారు.మద్యం కల్తీకి సంబంధించి భౌతికంగా ఎలాంటి అనుమానం రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం వారి పనితనానికి నిదర్శనంగా మారిందన్నారు. ఇందుకోసం ఏండ్లుగా బార్, వైన్స్లల్లో పని చేసిన ఓ అనుభవజ్ఞులైన వారిని ఈ అక్రమ దందాకు వాడుకుంటున్నట్లు తెలుస్తుందన్నారు.బాటిల్ సీల్, క్యాప్ ఓపెన్ చేసి మద్యం కల్తీ చేసిన అనంతరం యధావిధి గా మళ్లీ బిగిస్తున్నారని,అనంతరం అసలు మద్యం బాటిళ్ల మాదిరిగానే ఇవి మద్యం ప్రియుల చేతు ల్లోకి వెళ్తున్నాయన్నాని బాబురావు ఆందోళన వ్యక్తం చేశారు. ఓవైపు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తున్న వారి పై కఠిన చర్యలు చేపట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు క్షణం తీరిక లేదు, మాకేం పట్టదు అన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారుల స్పందించాలని, నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న విచ్చలవిడి మద్యం తరలింపు, కల్తీ మద్యం పై చర్యలు చేపట్టాలని,బాబురావు డిమాండ్ చేశారు. ఈ విషయంపై సోమవారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమి షనర్, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రికి స్వయంగా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# ప్రమాణ స్వీకారాన్ని బాయ్ కాట్ చేసిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు

తాండూరు వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కార్యాలయంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారాన్ని బహిష్కరించారు.
ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేశారని మాజీ వైస్ చైర్మన్ కౌన్సిలర్ దీపా నర్సింహులు పేర్కొన్నారు. ఎందుకు నిరసనగా ప్రమాణ స్వీకారాన్ని బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. అదే ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెళితే ఎందుకు కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. అధికార పార్టీకి ఒక న్యా యం మాకోక న్యాయమా అంటూ భరోసా భారాస కౌన్సిలర్ల ఆవేదన.

# బిల్ గేట్స్ తో సీఎం చంద్రబాబు భేటి

## స్వర్ణాంధ్ర విజన్ 2047, ప్రభుత్వ పాలసీలు, లక్ష్యాలు, కార్యక్రమాలపై ప్రజెంటేషన్



అమరావతి బిల్ గేట్స్ అమరావతి పర్యటన సందర్భంగా సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047, ప్రభుత్వ పాలసీలు, లక్ష్యాలు, కార్యక్రమాలపై బిల్ గేట్స్కు ప్రజెంటేషన్ ఇచ్చారు.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధికి కొత్త దశ-దిశ ఏర్పాడుతుందని అన్నారు. బిల్ గేట్స్తో తన అనుబంధాన్ని సమావేశంలో గుర్తు చేసుకున్నారు.
1997లో మొదటిసారి బిల్ గేట్స్ను కలిసిన సంగతి, హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు జరిగిన విధానాన్ని గేట్స్ సమక్షంలో గుర్తు చేసారు ముఖ్యమంత్రి
సీఎం మాట్లాడుతూ గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ అమరావతి పర్యటన చారిత్రాత్మకం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఈ పర్యటన దోహదం చేస్తుంది. నాడు మైక్రోసాఫ్ట్ రాకతో ఐటీ రంగంలో హైదరాబాద్ మేటిగా నిలబడింది. ఏపీలో అన్ని వనరులు ఉన్నాయి, ఇప్పుడు సంపద సృష్టి జరగాల్సి ఉంది. బిల్ గేట్స్ సహకారంతో వివిధ రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తాం. 10 సూత్రాలతో స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది ఏపీ ప్రభుత్వ విధానం. ఇందుకు టెక్నాలజీని విస్తృతంగా వినియోగిస్తున్నాం. అమరావతి డిజైన్ అండ్ ఫౌండ్రీ, క్వాంటం వ్యాలీగా ఆవిష్కృతం అవుతుంది. డేటా-ఏఐ సిటీగా విశాఖ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా కాకినాడ, డ్రోన్ సిటీగా ఓర్వకల్లును తీర్చిదిద్దుతున్నాం. ఎలక్ట్రానిక్స్-ఏరో సిటీగా లేపాక్షి, ఎలక్ట్రానిక్స్-స్పేస్ సిటీగా తిరుపతిని అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో మొత్తం 10 రంగాలు, 30 ప్రభుత్వ విభాగాల్లో ఏఐని వినియోగిస్తున్నామని అన్నారు.



విద్యారంగంలో అధునిక విధానాలను పాటిస్తున్నాం... పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా బోధనలో మార్పులు చేస్తున్నాం. వ్యవసాయం, అనుబంధ రంగాలను బలోపేతం చేస్తున్నాం. రైతు సంక్షేమం కోసం సాంకేతిక సాయం తీసుకుంటున్నాం. మెరుగైన ప్రజారోగ్య సేవలు అందించేందుకు అత్యున్నత స్థాయి నిపుణులతో సలహా మండలి ఏర్పాటు చేశాం. యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ విధానం ప్రజలకు ముందస్తుగానే మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. తక్కువ ఖర్చుతో వైద్య పరీక్షలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# కోదాడ మునిసిపల్ చైర్ పర్సన్ గా ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు.

## సమన్వయంతో చైర్మన్ పదవి అందుకున్న కుసుమ వెంకటరత్నం బాబు.

## మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో చైర్పర్సన్ పదవికి ఎంపిక



సూర్యాపేట కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక పీట ముడి ఎట్టకేలకు అధిష్టానం విప్పింది. కోదాడ పీఠంపై మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి లు అంగీకారం తెలుపుతూ కూర్చోబెట్టారు. గత రెండు రోజులుగా హైదరాబాదులోని క్యాంపులో పోటీలో ఉన్న అభ్యర్థులందరికీ సమన్వయం చేసి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎర్నేని వెంకటరత్నం బాబు అపార రాజకీయ అనుభవం , కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లు గుర్తించారు. ఇదే క్రమంలో బాబు సహితం అగ్ర నాయకుల అందర్నీ సమన్వయం చేసుకొని పదవిని దక్కించుకున్నారు. ఎర్నేని బాబు మాజీ సర్పంచ్ గా, మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవులు నిర్వహించడంతోపాటు పార్టీ పరంగా అనేక పదవులు చేపట్టారు. మున్సిపల్ ఎన్నికల ముందు నుండే ఆయన ఈ పదవిని ఆశిస్తూ అదే ప్రయత్నంలో ఉన్నారు. రిజర్వేషన్ జనరల్ మహిళా కావడంతో తన శ్రీమతి కుసుమ ను కౌన్సిలర్ గా పోటీ చేయించి ఏకగ్రీవంగా విజయం సాధించారు. ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ లు సహితం బాబు కు ప్రాధాన్యత ఇవ్వాలనే మాట కు అనుకూలంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా ఎర్నేని వెంకట్ రత్నం బాబు తమ కు అవకాశం ఇచ్చిన మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లతో పాటు,స్థానిక నాయకులకు, కౌన్సిలర్ లకు ధన్య వాదాలు తెలిపారు. పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.లాంఛన ప్రాయంగా చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక.చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు క్యాంపు నుండి కౌన్సిలర్ లతో ఎమ్మెల్యే పద్మావతి బస్సు లో కోదాడ మున్సిపల్ కార్యాలయానికి వచ్చి ఎన్నిక పూర్తి అయ్యే వరకు ఉండి మునిసిపాలిటీ చేజరా కుండా తీవ్రంగా కృషి చేశారు. కాగా లంచనా ప్రాయంగా జరిగిన ఎన్నికలో చైర్ పర్సన్ కు కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు ప్రతిపాదించగా, కౌన్సిలర్ షఫీ బలపరిచారు. వైస్ చైర్మన్ కు కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి ప్రతిపాదించగా కౌన్సిలర్ షాబుద్దీన్ బలపరిచారు. మొత్తం 35 మంది కౌన్సిలర్ల లో పోటీ లేకపోవడంతో ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు చైర్ పర్సన్ గా, దేవరపల్లి మహేశ్వరి వైస్ చైర్మన్గా లాంచన ప్రాయంగా ఎన్నికయ్యారు. ఆర్డిఓ సూర్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా చైర్మన్ గా ఎన్నికైనకుసుమ బాబు, వైస్ చైర్మన్ దేవర పల్లి మల్లేశ్వరి లను నాయకులు కార్యకర్తలు పూల మాలలు, శాలు వాలతో బొకే లతో నూతన చైర్మన్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మాస్టర్ ట్రైనర్ పబ్బతి వెంకటేశ్వర్లు ఉన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి , శివ శంకర్ల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

# చిన్నారుల నృత్యాలు అభినందనీయం

కమాన్‌పూర్: ఫిబ్రవరి 16. కమాన్ పూర్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తిరస కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శన అభినందనీయమని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అన్నారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కమాన్‌పూర్ మార్కెట్ ఏరియాలో ఆదివారం రాత్రి నిర్వహించిన ఉత్సవాలు భక్తి,సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచాయి. ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహంతో సాగి స్థానికులను ఆకట్టుకున్నాయి.పవిత్ర వేడుకలలో భాగంగా ఆర్కెస్ట్రా భక్తి గీతాలతో సభను పరవశింపజేసింది.శ్రీ శారద నృత్య కళాపీఠం ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన ఆధ్యాత్మిక,సాంస్కృతిక నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. చిన్నారుల భావవ్యక్తీకరణ,లయబద్ధత,వేదికపై ఆత్మవిశ్వాసం సభలో చప్పట్ల వర్షం కురిపించింది.శివతాండవ నృత్యాలు ఆధ్యాత్మిక పరవశాన్ని కలిగించాయి.యువసేన ఏర్పాటుచేసిన భారీ ఎల్ఈడి స్క్రీన్ కార్యక్రమాలకు ప్రత్యేక శోభను తెచ్చింది.వేదికపై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,ప్రత్యేక ప్రసంగాలు,భక్తి ప్రదర్శనలు కుటుంబ సమేతంగా హాజరైన ప్రజలను ఆకట్టుకున్నాయి.ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా ఇలాంటి వైభవమైన ఉత్సవాలు నిర్వహించడం యువసేన ప్రత్యేకతగా మారిందని,సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం,సాంస్కృతిక అవగాహన పెంపొందించడమే లక్ష్యమని యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో యువసేన వ్యవస్థాపకులు జంగపెల్లి శ్రీనివాస్ మరియు ఉపాధ్యక్షులు కొత్తపల్లి సతీష్ , గుంజపడుగు నరేష్ మరియు యువసేన నాయకులు అలాగే వివిధ పార్టీల నాయకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# హనుమకొండ జేఎన్ఎస్ లో ఈ నెల 20 నుండి 23వరకు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్

## హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి అథ్లెటిక్స్ పోటీల నిర్వహణ, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం



**హనుమకొండ జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి16:** సీఎం కప్ రెండో ఎడిషన్ రాష్ట్రస్థాయి పోటీలలో భాగంగా అథ్లెటిక్స్ కు సంబంధించిన పోటీలు హనుమకొండ జిల్లాలో ఈ నెల 20 నుండి 23 వ తేదీ వరకు జరగనున్నాయని,ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ హనుమకొండ జేఎన్ఎస్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి దాదాపుగా పదిహేను వందల మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని,అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. క్రీడాకారులకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్, డీఈవో గిరిరాజ్ గౌడ్, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, డిఏఈఓ గోపాల్, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య,ఇతర శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణ ప్రజల విశ్వాసమే మా బలం-సుపరిపాలనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## నూతనంగా ఎన్నుకోబడిన కౌన్సిల్ సభ్యులు పరకాల పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

## కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ & సభలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

**పరకాల ప్రజాబలం న్యూస్ ఫిబ్రవరి 16:**పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో గెలుపొందిన సందర్భంగా కుంకుమేశ్వర ఆలయం,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం,పరకాల బస్టాండ్,పోచమ్మ తల్లి గుడి మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో మున్సిపల్ నూతన కార్యవర్గ సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన పట్టణ కార్యకర్తలు,పరిశీలకులు, ముఖ్యంగా పరకాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.పరకాల పట్టణ ప్రజలు ఒక విశ్వాసం నమ్మకంతో కాంగ్రెస్ పార్టీనీ ఆశీర్వదించారని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు ఒక సుపరిపాలన బాధ్యతగా కృషి చేస్తున్నాం.నూతనంగా ఎన్నుకోబడిన కౌన్సిల్ సభ్యులు పరకాల పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారునీతి నిజాయితీతో ఎలాంటి అవినీతి లేకుండా పరకాల పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలన పరకాల పట్టణం వెనుకబడిందని,2027 డిసెంబర్ వరకు డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేస్తాం.పరిశుభ్రమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఒ కౌన్సిలర్ సభ్యులు కృషి చేయాలన్నారు.రాజకీయాలకు అతీతంగా పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని,పరకాలలో మరో 30 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు.పరకాల నియోజకవర్గంలో ఎవరూ రౌడీయిజంఒ గుండాయిజం చేసిన ఉక్కుపాదంతో అనగ తొక్కుతానని,ప్రజలు కోరుకునేది ప్రశాంతమైన వాతావరణమని ప్రజలు కోరుకునేది అభివృద్ధి అని
ప్రజల సహకారంతో పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు.



# పరకాల మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం

## మున్సిపల్ ఛైర్మన్ గా పొవుశెట్టి సునీల్ కుమార్

## వైస్ చైర్ పర్సన్ గా ఏకు దివ్య



**పరకాల ప్రజాబలం న్యూస్ ఫిబ్రవరి 16:** పరకాల మున్సిపల్ కార్యాలయంలోని సమావేశపు హాలులో నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.కౌన్సిలర్ ల చేత పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్ లను మున్సిపల్ కమిషనర్ అంజయ్య,అధికారులు,సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు.కౌన్సిలర్ లకు ధ్రువపత్రాలను అధికారులు అందజేశారు.ముందుగా నూతన కౌన్సిలర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగగా అనంతరం పురపాలక ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ల ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నికకు కౌన్సిలర్ల నుండి ప్రతిపాదనలు అధికారులు ఆహ్వానించారు.ముందుగా ఛైర్మన్ గా పావుశెట్టి సునీల్ కుమార్ ను కౌన్సిలర్ లు ప్రతిపాదించి బలపరిచారు. అదేవిధంగా వైస్ చైర్ పర్సన్ గా ఏకు దివ్య ను ఎన్నుకున్నారు. చైర్మన్ గా పావుశెట్టి సునీల్ కుమార్, వైస్ చైర్ పర్సన్ గా ఏకు దివ్య ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో రవీందర్,టిపిఓ సుష్మ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరెడుగుంట గరుడ వారియర్స్ ఘనవిజయం సాధించింది



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 16 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా ;** అందోల్ మండలం నేరేడు గుంటలో, జరిగిన, ప్రీమియర్ లీగ్ లో భాగంగా ది గ్రాండ్ ఫైనల్ లో, ఎర్రరాం టీం,/వాస్ / నేరేడు గుంట గరుడ వారియర్స్ టీం మధ్య జరిగిన హోరాహోరీ పోటీలో, గరుడ వారియర్స్ విజయం సాధించింది,విన్నెర్స్ ఒ రన్నర్స్ టీమ్స్ కి టోర్నమెంట్ స్పాన్సర్ మక్త జగన్ మోహన్ రెడ్డి, పట్లోళ్ల రాజు, వైద్యనాథ్,అండ్ మైలుగుండ్ల వీరమల్లప్ప, చేతుల మీదుగా ట్రోఫీ ఇవ్వడం జరిగింది,ఇట్టి టోర్నమెంట్ లో బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అండ్ ప్లేయర్ ఆఫ్



ద టోర్నమెంట్ అవార్డ్ (ఆకుల దిగంబర్ ) గెలుచుకున్నారు.బెస్ట్ బ్యాట్స్మెన్ అవార్డ్ కోదండ శ్రవణ్ కుమార్.క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాం ఇట్లు
టోర్నమెంట్ స్పాన్సర్ అండ్ నిర్వాహకులు.....

# పట్లూర్ తాండ క్రికెట్ ప్లేయర్ అరవింద్ పెళ్లి,ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్ టీం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 16 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ తాండ క్రికెట్ ప్లేయర్ అరవింద్ వెళ్లే వివాహంలో పాల్గొని ఆశీర్వదించిన పట్లూర్ మాజీ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్ టీం అరవింద్ హ్యాపీ మ్యారేజ్ లైఫ్ హ్యాపీ జర్నీ నిండు నూరేళ్లు చల్లగా పిల్లాపాపలతో వర్ధిల్లాలిఅంటూ ఆశీర్వదించిన పట్లూర్ మాజీ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్ టీం సంతోషంలో నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు







న్యూఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయంలోని ఓబీసీ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఛైర్మెన్ డా॥ అనిల్ జయ్‌హింద్ మరియు ఓబీసీ జాతీయ ప్రభారీ జితేందర్ బగీల లను మర్యాద పూర్వకంగా కలిసిన ఎఐసీసీ ఓబీసీ కోఆర్డీనేటర్ నిర్మల్‌కూమార్ యాదవ్

# బాలాజీ నగర్ పార్కు ఉన్నతికి సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపిన బి ఆర్ ఎస్.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 16 ఫిబ్రవరి 2026**నెక్నంపూర్ డివిజన్ పుప్పాలగూడ లోని బాలాజీ నగర్ పార్కును అసంపూర్తిగా వదిలిన కారణముగా పిల్లలు ఆటలాడే టప్పుడు గాయాల పాలవుతున్నారని, పార్కు మొత్తం చెత్తా చెదారముతో నిండి వున్నదని స్థానికుల పిర్యాదు మేరకు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు స్థల పరిశీలన గావించి సంబంధిత అధికారులను కలసి విషయ వివరణ గావించడం, వ్రాత పూర్వక పిర్యాదు చేయడం జరిగినది. తత్ ఫలితముగా ప్రజాభిప్రాయం మేరకు, ప్రజల బాగోగులను దృష్టిలో పెట్టుకొనీ

అధికారులు వెంటనే స్పందించి అందుకు కారణం అయిన పరికరాలను సరిగ్గా అమర్చడం మరియు ఆట స్థలమును చదును చేయడానికి గాను ఇసుకను తెప్పించి మౌళిక సదుపాయాల పార్కు పనులు మొదలు పెట్టారని, అందుకు సంబంధిత అధికారులకు ధన్యవాదములు తెలిపిన వారిలో కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, రాజ్ కుమార్, అందె లక్ష్మణ్ రావు, భానుచందర్, బొడ్డు శ్రీధర్, అష్ఫాక్ అలీ మొదలగు వారు కలరు.

## బంగారు, వెండి పథకాలను సాధించిన మణికొండ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ మోహన్ రావు







**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం 16 ఫిబ్రవరి 2026**మణికొండ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ మోహన్ రావు ఫిబ్రవరి 12 నుండి 15 వరకూ మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ లో జరిగిన ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ 45 వ నేషనల్ మీట్ లో పాల్గొనడం జరిగినది. రాష్ట్ర, అంతర్రాష్ట్రాలలో జరిగిన ఆటల పోటీలలో ఎన్నో పథకాలను సాధించి ఘనత వహించిన మేటి ఆటగాడు ఈ యొక్క నేషనల్ మీట్ లో 70 పై చిలుకు వయసు కలిగిన ఆట గాల్లకు జరిగిన షాట్పుట్ లో పాల్గొని అనితర సాధ్యమైన బంగారు పతకాన్ని కైవసం చేసుకోవడమే కాకుండా 5 కే నడక పోటీలలో సిల్వర్ మెడల్ సాధించడం ఎంతో ఆనంద దాయకమని మణికొండ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు, కోశాధ్యక్షుడు హరి హరనాథ్ రెడ్డి తెలియ పరచారు.

## రాష్ట్రపతి నిలయం వేదికగా నాటరాజ కళాక్షేత్రం విద్యార్థుల నృత్య ప్రదర్శన



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 :** రాష్ట్రపతి నిలయం వేదికగా నాటరాజ కళాక్షేత్రం విద్యార్థుల నృత్య ప్రదర్శన హైదరాబాద్ లోని రాష్ట్రప్రతి నీలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో నాటరాజ కళాక్షేత్రం జన్నారం,లక్షెట్టిపేట శాఖల విద్యార్థులు అద్భుతమైన కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు.గురువర్యులు నర్మద మార్గదర్శకత్వంలో విద్యార్థులు సంప్రదాయబద్ధంగా నృత్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.వారి అభినయం,తాళబద్ధత,సమన్వయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను నిర్వాహకులు అభినందించారు.రాష్ట్రపతి నిలయం



వంటి గౌరవనీయమైన వేదికపై ప్రదర్శన ఇవ్వడం నాటరాజ కళాక్షేత్రానికి గర్వకారణమని గురువర్యులు నర్మద తెలిపారు.

# తొలిసారి లక్షెట్టిపేట ను ఏలనున్న మహిళలు చైర్పర్సన్ దొంత అంజలి, వైస్ చైర్పర్సన్ మోత్కూరి రాజేశ్వరి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 :** ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పాలకవర్గం కొలువుదీరింది.సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సభ్యులంతా ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డ్ లుండగా 11 కాంగ్రెస్,3 బీఆర్ఎస్,1 బీజేపీ గెలుపొందాయి.సంపూర్ణ మెజారిటీ ఉండటంతో మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది.మండల ప్రత్యేక అధికారి,తహసీల్దార్ దిలీప్ కుమార్,మున్సిపల్ కమీషనర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉదయం వార్డ్ కౌన్సిలర్స్,మధ్యాహ్నం చైర్మన్,వైస్ చైర్మన్ ల ప్రమాణ స్వీకారం సంప్రదాయబద్ధశీగా జరిగింది.

ప్రమాణం స్వీకారం చేసిన వారు

1వ వార్డ్ నుంచి కౌన్సిలర్ సిద్ధార్థ,బీజేపీ

2వ వార్డ్ నుంచి చైర్ పర్సన్ గా దొంత అంజలి,కాంగ్రెస్,

3వ వార్డ్ పెట్టెం తిరుపతి,(బీఆర్ఎస్),

4వ వార్డ్ నుంచి వైస్ చైర్మన్ గా మోత్కూరి రాజేశ్వరి,కాంగ్రెస్,

5వ వార్డ్ శనిగారపు చిన్నయ్య,కాంగ్రెస్,

6వ వార్డ్ తోట సువర్ణ,కాంగ్రెస్,

7వ వార్డ్ రాజేంద్ర ప్రసాద్,కాంగ్రెస్,

8వ వార్డ్ జమున(బీఆర్ఎస్),

9వ వార్డ్ రాజలింగయ్య,కాంగ్రెస్,

10వ వార్డ్ పెండెం పద్మ, కాంగ్రెస్,

11వ వార్డ్ సూరం చంద్రమౌళి,కాంగ్రెస్,

12 వ వార్డ్ పర్వీన్ సుల్తానా,కాంగ్రెస్,



13వ వార్డ్ బిరుదుల సత్యనారాయణ, కాంగ్రెస్,

14వ వార్డ్ మైలారపు సుధాకర్(బీఆర్ ఎస్),

15వ వార్డ్ గోప సుజాత,కాంగ్రెస్,లు ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రమాణ స్వీకారం అనంతరం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు.కాగా,అనంతరం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మున్సిపల్ కార్యాలయం నుండి పాత బస్టాండ్,గాంధీ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చెర్మన్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ...ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సహకారంతో లక్షెట్టిపేట ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

మంచి పాలన అందిస్తామన్నారు.

తమను ఆశీర్వదించిన ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. అహర్నిశలు కష్టపడ్డ ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు.తాము పాలకులము కాదని,ప్రజలకు సేవకులమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గెలిచిన కౌన్సిల్లర్లతో పాటు అధికారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మేయర్, చైర్మన్ల ఎంపిక ప్రక్రియ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16** :2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 1 నగరపాలక సంస్థ,4 పురపాలక సంఘాలకు జరిగిన ఎన్నికలలో భాగంగా మేయర్,డిప్యూటీ మేయర్,చైర్మన్,వైస్ చైర్మన్ ల ఎంపిక ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి ఎంపిక ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు జరిగిన ఎన్నికలలో గెలుపొందిన కార్పొరేటర్లతో మంచిర్యాల పట్టణంలోని నగరపాలక సంస్థ కార్యాలయ హాల్ లో ఎన్నికల పరిశీలకులు కె. గంగాధర్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం మేయర్ గా ధరణి మధుకర్,డిప్యూటీ మేయర్ గా చల్లా రమ్య లను ఎన్నుకున్నారని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,కమిషనర్ సంపత్ ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించి చైర్ పర్సన్ గా దావ స్వాతి,వైస్ చైర్ పర్సన్ గా రాగంశెట్టి సత్యనారాయణ లను ఎన్నుకున్నారని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో చెన్నూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం అనంతరం చైర్ పర్సన్ గా పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ గా నాయకపు వినయ్ లను ఎన్నుకున్నారని తెలిపారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో లక్షెట్టిపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం చైర్ పర్సన్ గా



దొంత అంజలి,వైస్ చైర్ పర్సన్ గా మోతుకూరి రాజేశ్వరి లను ఎన్నుకున్నారని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులకు ఎన్నికలు జరగగా సోమవారం రోజు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో కోరం లేక ప్రమాణ స్వీకారం,చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక ప్రక్రియను ఈ నెల17వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను జిల్లాలో అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కెప్టెన్ గా ప్రతిభ చూపిన ఎడపల్లి అనిల్, ఫోర్ నేషన్ టోర్నీలో టీం ఇండియాకు స్వర్ణం.

## అంతర్జాతీయ క్రీడా వేదికపై ఎగిరిన చెక్కపల్లి కీర్తి పతాకం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా కీర్తి కిరీటంలో మరో అంతర్జాతీయ మైలు రాయి చేరింది. దుబాయ్ వేదికగా ఫిబ్రవరి 14, 15 తేదీలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఫోర్ నేషన్ సెప్టోబాల్ ఛాంపియన్ షిప్ లో భారత జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. వేములవాడ గ్రామీణ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారుడు ఎడాపల్లి అనిల్ ఈ టోర్నమెంట్ లో భారత జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించి జట్టును అగ్రస్థానంలో నిలపడం విశేషం. ఈ అంతర్జాతీయ పోటీలలో భారత్ తో పాటు ఆతిథ్య దేశం దుబాయ్, ఒమన్ మరియు శ్రీలంక దేశాలు తలపడ్డాయి. అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన ఈ టోర్నమెంట్లో అనిల్ తన అద్భుతమైన క్రీడా నైపుణ్యం తో పాటు కెప్టెన్ గా వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటూ ప్రత్యర్థి జట్లను కంగుతినిపించారు. ప్రతి మ్యాచ్ లోను భారత జట్టు ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ చివరకు ఫైనల్లో ఘనవిజయం సాధించి భారతదేశానికి స్వర్ణ పథకాన్ని అందించడం జరిగింది.

వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామస్థాయి నుంచి క్రీడలలో రాణిస్తూ స్వశక్తితో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన ఎడపల్లి అనిల్ ప్రయాణం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. చెక్కపల్లి వంటి చిన్న గ్రామం నుంచి వెళ్లి నేడు దుబాయ్ వంటి అంతర్జాతీయ వేదికపై భారత దేశ జెండాను ఎగురవేయడమే కాకుండా దేశానికి నాయకత్వం వహించడం జిల్లా ప్రజలందరికీ గర్వకారణంగా మారింది. ఎడపల్లి అనిల్ సాధించిన ఈ విజయంతో చెక్కపల్లి గ్రామంలో సంబరాలు మిన్నంటాయి. చెక్కపల్లి గ్రామ క్రీడాకారులు, గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున వేడుకలు జరుపుకుంటూ స్వీట్లు పంపిణీ చేశారు. అంతర్జాతీయ వేదికపై పసిడి పథకం సాధించి దేశ గౌరవాన్ని పెంచిన అనిల్ కు రాష్ట్రవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. త్వరలోనే అనిల్ స్వదేశానికి తిరిగి రానున్న నేపథ్యంలో జిల్లా క్రీడ అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్నారు. ఈ విజయం వేములవాడ మరియు సిరిసిల్ల ప్రాంతంలోని యువ క్రీడాకారులకు కొత్త ఊపిరి పోస్తుందని గ్రామీణ ప్రతిభకు సరైన ప్రోత్సాహం ఉంటే ప్రపంచ వేదికలపై సత్తా చాటవచ్చని అనిల్ మరోసారి నిరూపించారు.

# వేములవాడ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం.

## మున్సిపల్ చైర్మన్ గా పుల్కం రాజు. వైస్ చైర్మన్ గా నరాల శేఖర్.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ మున్సిపల్లో ఫిబ్రవరి 11వ తేదీన జరిగిన ఎన్నికలలో 28 వార్డులకు గాను 13 వార్డులను అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. 8 స్థానాలను బిజెపి పార్టీ కైవసం చేసుకుంది. ఐదు స్థానాలను బిఆర్ఎస్ పార్టీ గెలుచుకుంది. వీరికి తోడు ఇద్దరు స్వతంత్రులు గెలిచారు. ఏ పార్టీకి కూడా చైర్మన్ పీఠాన్ని దక్కించుకునే అవకాశం లేకపోవడంతో వెంటనే రంగంలోకి దిగిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వతంత్ర అభ్యర్థులను ఇద్దరినీ కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడం జరిగింది. అలాగే వేములవాడ పట్టణంలోని 21వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి మూడవసారి గెలిచిన నరాల శేఖర్ ను కూడా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంతో కాంగ్రెస్ బలం 16 కు చేరుకుంది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎక్స్ అఫీషియో ఓటు నమోదు చేసుకోవడంతో మరొక ఓటు పెరిగింది. దీనితో మొత్తం కాంగ్రెస్ పార్టీ కి 17 ఓట్ల మెజార్టీ రావడంతో చైర్మన్ గా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 25వ వార్డులో గెలుపొందిన పుల్కం రాజును అధిష్టానం నిర్ణయించింది. పుల్కం రాజుకు 17 మంది వార్డు సభ్యుల మద్దతు లభించడంతో వేములవాడ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికవ్వడం జరిగింది. అలాగే మున్సిపల్ వైస్ చైర్మన్ గా బీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన నరాల శేఖర్ కు దక్కింది. బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన నరాల శేఖర్ ను ప్రలోభాలకు గురిచేసి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నందుకు నిరసనగా బిఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం తర్వాత సమావేశాన్ని బహిష్కరించడం జరిగింది. బిజెపి పార్టీ నుండి గెలిచిన ఎనిమిది మంది అభ్యర్థులు సమావేశం పూర్తయ్యే వరకు సమావేశ మందిరంలోనే ఉన్నారు.

# వేములవాడలో కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నది.

## మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉంటే సగం సీట్లు అనగా 14 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లుగా గెలవలేదు కానీ బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన నరాల శేఖర్ ను వైస్ చైర్మన్ ను చేయడం ప్రజాస్వామ్యాన్ని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కూని చేశారని, కాంగ్రెస్ పార్టీ నుండి మున్సిపల్ అభ్యర్థులుగా గెలిచిన వ్యక్తులలో వైస్ చైర్మన్ కు అర్హులే లేనట్టు కొత్తగా గెలిచిన వార్డు కౌన్సిలర్లను అవమానించడం జరిగిందని, రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆదరణ కోల్పోతుందని తెలిసి ఈ విధమైన చర్యలకు పాల్పడడం శోచనీయమని, 10 నుండి 20 ఓట్ల తేడాతో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ఐదుగురు ఓడిపోవడం జరిగిందని, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఈ రెండు సంవత్సరాలలో ఆరు గ్యారెంటీలు అమలు చేయడం చేతకాక, బిఆర్ఎస్ పార్టీ మొదలుపెట్టిన పనులే పూర్తి చేయలేకపోతున్నారు రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్పనున్నారని వేములవాడ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ రామతీర్థపు మాధవిబిరాజు కాంగ్రెస్ పార్టీపై తీవ్రంగా ధ్వజమెత్తారు.

# భీమన్న ఆలయంలో శివరాత్రి జాతరబిపటిష్ట భద్రత ఏర్పాట్లతో విజయవంతం.

## భక్తులకు సులభంగా దర్శనం కల్పించడంతోపాటు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు అమలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వరాలయంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా జిల్లా పోలీస్ శాఖ పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే స్వయంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులను పర్యవేక్షిస్తూ పోలీస్ అధికారులకు, సిబ్బందికి వైర్లెస్ సెట్ల ద్వారా నిరంతరం సూచనలు, ఆదేశాలు జారీ చేశారు, క్యూలైన్లో ఉన్న భక్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, సిబ్బందిని సమన్వయపరుస్తూ దర్శనం సాఫీగా జరిగేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. జాతరకు తరలివచ్చిన వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్, పార్కింగ్ నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టారు.

సీసీ కెమెరాల నిఘ.

దేవాలయ పరిసరాలలో ఏర్పాటుచేసిన సుమారు 175 సీసీ కెమెరాలు మరియు పట్టణంలోని కీలక ప్రాంతాల సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షణ నిర్వహించారు. ఎక్కడైనా ట్రాఫిక్ అంతరాయం లేదా అవంతరాలు తలెత్తిన వెంటనే అక్కడి సిబ్బందికి వైర్లెస్ కమ్యూనికేషన్ ద్వారా సూచనలు అందించి సమస్యలను పరిష్కరించారు.

మానవత్వం చాటుకున్న పోలీసు యంత్రాంగం.

మహాశివరాత్రి జాతర రద్దీలో తప్పిపోయిన పిల్లలు, వృద్ధులను పోలీసులు అప్రమత్తంగా గుర్తించి వారికి తగిన సంరక్షణ కల్పించి, వారి కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించారు. ఈ చర్యలు పోలీస్ శాఖ మానవత్వానికి నిదర్శనంగా నిలిచాయి.

అన్ని శాఖల సమన్వయంతో మహా జాతర విజయవంతంకి కృషి చేసిన అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అభినందించారు.

# విజయోత్సవ ర్యాలీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 :** ఈ నెల 11 వ తేదీన జరిగిన లక్షెట్టిపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన లక్షెట్టిపేట మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న మంచిర్యాల ఎమ్మెల్యే సోదరుడు దేవాపూర్ అదాని సిమెంట్ కంపెనీ యూనియన్ అధ్యక్షులు కొక్కిరాల సత్య పాల్ రావు ఈ సందర్భంగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కౌన్సిలర్ల అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు..అనంతరం విజయోత్సవ ర్యాలీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, ఆర్ టి ఐ నెంబర్ అంకతి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పింగిలి రమేష్,మాజీ ఫోర్ లీడర్ చెల్లా




నాగభూషణం,పట్టణ అధ్యక్షుడు ఎండీ ఆరిఫ్,సర్పంచులు నలిమేల రాజు,చుంచు నగేష్,మాజీ ఎంపిపి గడ్డం శ్రీనివాస్,మొటపలుకుల గురువయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుకందుల మోహన్,ముత్తె సుధాకర్,లక్షెట్టిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాలు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

# హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 16:** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,అదనపు కలెక్టర్ ఎన్. రవి వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 89 అర్జీలను అందజేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దార్లను తక్షణమే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్,డిఆర్ డి ఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తజన సంద్రంగా మారిన భీమన్న ఆలయ పరిసర ప్రాంతాలు.

**శివనామస్మరణతో మార్మోగిన భీమేశ్వరాలయం.**
**ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్.**
**స్వామివారికి టీటీడీ తరఫున పట్టు వస్త్రాల సమర్పణ.**
**రాజన్న సిరిసిల్ల ఇన్చార్జి కలెక్టర్, ఎస్పీ పర్యవేక్షణ.**
**800 మంది పోలీసులతో భారీ బందోబస్తు.**







**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** హరి హర క్షేత్రంగా పిలువబడుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మహాశివరాత్రి తో ఆలయ పరిసరాలు, గుడి చెరువు, జాతర గ్రౌండ్ భక్తులతో కిక్కిరిసిపోయి, ఆధ్యాత్మిక పట్టణమైన వేములవాడలో నిర్వహించిన మహాశివరాత్రి జాతరకు లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. వేములవాడ పట్టణంలోని ఆలయ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన దుకాణ సముదాయాలు భక్తుల కొనుగోలతో సందడిగా మారింది. జాతరకు వచ్చిన భక్తులు పట్టణ పురవీధుల్లో కలియ తిరుగుతూ ఆధ్యాత్మికతలో మునిగితేలారు. పట్టణంలోకి ఎలాంటి వాహనాలను అనుమతించకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జాతర సందర్భంగా భీమేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు సేవలు అందించాయి. వేములవాడ పట్టణంలోని వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ నందు మూడు రోజులపాటు భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పట్టణ ఆర్యవైశ్య సంఘం, పెద్ద పెద్ద సిమెంటు కంపెనీల ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు, నీళ్ల ప్యాకెట్లు, అరటి పండ్లు అందించడం జరిగింది.

మహాశివరాత్రి పూజలు.

మహాశివరాత్రి పర్వదినం రోజున భక్తులకు స్వామివారి లఘు దర్శనము రాత్రి 11 గంటల నుండి ఉదయం 1:30 వరకు పూరజనులకు సర్వదర్శనం ఒంటిగంట 30 నిమిషముల నుండి రెండు గంటల 30 నిమిషాల వరకు, దాతలు, స్థానిక అధికారులకు దర్శనం మూడు గంటల 30 నిమిషాల నుండి మూడు గంటల 40 నిమిషాల వరకు ఆలయ శుద్ధిబిమంగళ వాయిద్యాలు, ఉదయం మూడు గంటల 40 నిమిషాల నుండి నాలుగు గంటల 20 నిమిషాల వరకు, సుప్రభాత సేవ ఉదయం 4:30 నుండి ఉదయం 6 గంటల వరకు ప్రాత కాల పూజ , అనువంశిక అర్చకుల దర్శనం సాయంత్రం 6:05 నిమిషములకు, శ్రీ స్వామివారి కల్యాణ మండపంలో మహా లింగార్చన 11:35 నిమిషములకు, లింగోద్భవ కాలమందు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు.

టీటీడీ పట్టు వస్త్రాల సమర్పణ.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శనివారం సాయంత్రం శ్రీ భీమేశ్వర స్వామికి టీటీడీ డిప్యూటీ ఈవో లోకనాథం అధికారులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.

రాష్ట్ర ప్రభుత్వం పట్టు వస్త్రాల సమర్పణ.

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.

భక్తులను ఆకట్టుకున్న శివార్చన సాంస్కృతిక కార్యక్రమాలు.

రాజన్న ఆలయంలోని గుడి చెరువు ప్రాంతంలో శివార్చన స్టేజి వద్ద 14వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు ఆదివారం ఉదయం 6 గంటల వరకు మరియు ఆదివారం సాయంత్రం 6:00 నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులు, కళాకారునిలచే భక్తి సంబంధమైన వివిధ సంస్కృతిక కార్యక్రమాలను ఆలయ అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలను తిలకించిన పట్టణ ప్రముఖులు, పట్టణవాసులు, రాజన్న భక్తులు తన్మయత్వానికి లోనయ్యారు.

ఆదివారం సాయంత్రం జరిగిన శివ భక్తుల ర్యాలీ అందరిని ఆకట్టుకుంది.

శివమాల ధరించి 41 రోజుల నిష్ఠతో ఉండి మహాశివరాత్రి సందర్భంగా మాల విరమణ సమయంలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి వేములవాడ పట్టణంలో డిజె సౌండ్ లతో భారీ ర్యాలీగా తరలివచ్చారు. శివ మాలాదారుల రాక సందర్భంగా వేములవాడ పట్టణ వీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. శివనామస్మరణలు.. భక్తి గీతాలాపనలతో పట్టణ వీధులు మారుమ్రోగినాయి. ఈ సందర్భంగా పలువురు శివ భక్తులు శివుడు వేషాధారణలో ఆకట్టుకున్నారు. చేతిలో త్రిశూలం, మరొక చేతిలో డమరుకంతో నృత్యాలు చేశారు. గర్భగుడిలో స్వామివారిని ప్రత్యేక స్పర్శ దర్శనం ద్వారా దీక్ష విరమించారు. శివదీక్ష పరులు ఆలయానికి చేరుకోవడంతో సాధారణ భక్తుల దర్శనాలు నిలిపివేశారు. శ్రీ భీమేశ్వరాలయంతో పాటు నగరేశ్వర, కేదారేశ్వరాలయాలలో భక్తుల రద్దీ తీవ్రంగా నెలకొంది. భీమేశ్వరాలయంలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయంలో బోనాలు సమర్పించుకొని పూజలు నిర్వహించి తమ తమ మొక్కలు చెల్లించుకున్నారు. అనుబంధ ఆలయాలలో ఆలయ యంత్రాంగం భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడం జరిగింది.

కోలాహలంగా వేములవాడ పురవీధులు.

మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ పట్టణం జనసంద్రంగా మారింది. పట్టణానికి పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రాజన్న ఆలయానికి ముఖ్యంగా పడమటి ప్రాంతాలైన కోరుట్ల, మెట్పల్లి, ఆర్మూర్, నిర్మల్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖానాపూర్ తదితర ప్రాంతాల నుండి తరలి రావడంతో వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుండి పెద్ద సంఖ్యలో భక్తులు బస్సులు దిగి కాలినడకన రాజన్న ఆలయానికి మహిళా భక్తులు పాటలు పాడుకుంటూ ఆలయానికి చేరుకోవడం జరిగింది. వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్, జగిత్యాల బస్టాండ్, గుడి చెరువు ప్రాంతాలు తదితర ప్రాంతాలు భక్తులతో నిండిపోయినాయి. జాతర ప్రాంతాలలో అమర్చిన సిసి కెమెరాలను పోలీసులు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రతి నిమిషం పర్యవేక్షించడం జరిగింది. సాయంత్రం ఆలయంలో స్వామి వారి కళ్యాణమండపంలో మహా లింగార్చన ఘనంగా జరిగింది. ఆదివారం అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో ఉపవాసం.

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాలలో భక్తులు ఉపవాస దీక్షలు ప్రారంభించారు. శివరాత్రి రోజు నిష్ఠతో ఉపవాస దీక్ష చేస్తే పుణ్యఫలం వస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. శివుని చెంత ధూప దీపాలు, నైవేద్యాలతో జాగారాలు చేయడం ఆనవాయితీగా కొనసాగుతున్నది. పరమేశ్వరుడికి అత్యంత ప్రీతికరమైన ఉపవాస జాగారాలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఆవరణలోని గుడి చెరువులో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జల్లుల స్నానాలు ఆచరించిన భక్తులు, గోగు పూలు, చిలకడదుంపలు వారు బస చేసిన చోటనే, జ్యోతులు వెలిగించుకొని జాగారాలు చేశారు.

భీమన్నను దర్శించుకున్న ప్రముఖులు.

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, విత్తనాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, స్వామివారిని దర్శించుకున్నారు. వారికి అర్చకులు ఆశీర్వదించి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఘనంగా లింగార్చన.

మహాశివరాత్రి సందర్భంగా భీమేశ్వర స్వామి సన్నిధిలో మహాలింగార్చనను అర్చకులు అట్టహాసంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగార్చన కు పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, రాజన్న భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీసుల పటిష్ట భద్రత.

మహాశివరాత్రి జాతర సందర్భంగా పోలీస్ శాఖ తరపున సుమారు 800 పోలీస్ అధికారులు సిబ్బందితో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే నేతృత్వంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వివిధ శాఖల సమావేశం తో సుదూర ప్రాంతాల నుండి భీమన్న దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు తల ఎత్తకుండా ప్రశాంత వాతావరణంలో రాజన్న దర్శనమయ్యేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. వేములవాడ పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద, పార్కింగ్ ప్రదేశాలలో విధులలో ఉండే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నియంత్ర చేపట్టారు. అన్ని ప్రభుత్వ అధికారుల సమన్వయంతో మహాశివరాత్రి జాతర ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించడం జరిగింది.

## హుజూరాబాద్ మున్సిపల్ పీఠంపై ఎగిరిన కాంగ్రెస్ జెండా...

- దశాబ్ధాల తర్వాత హుజురాబాద్ లో ఎగిరిన కాంగ్రెస్ జెండా..
- ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం..
- చైర్మెన్ గా సుహాసిని,వైస్ చైర్మన్ గా అంజలి..
- అభ్యర్థుల ఎంపిక నుండి ప్రచారం వరకు తనదైన శైలిలో ముద్ర వేసిన ప్రణవ్.
- అటు అధిష్టానం నుండి వచ్చిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తో పాటు స్థానికంగా ఉన్న వారిని సమన్వయం చేయడంలో సక్సెస్..
- హుజురాబాద్ లో చరిత్ర తిరగరాసిన కాంగ్రెస్.
- భవిష్యత్ లో ఏ ఎన్నికైన హుజూరాబాద్ మున్సిపల్ తీర్పే అంతటా వస్తుంది.





**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 16** హుజూరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా ఎగరవేసింది.కొన్ని దశాబ్దాల తర్వాత కాంగ్రెస్ పార్టీకి విజయ తిలకాన్నిదిద్దారు హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఎన్నికలు ప్రారంభమైన నాటి నుంచి అభ్యర్థుల ఎంపికలో ఆచుతూచి వ్యవహరిస్తూ,ఈసారి ఎలాగైనా హుజురాబాద్ లో జెండా ఎగురవేయాలని పట్టుదలతో ఉండి విజయ యాత్రను కొనసాగించారు.సోమవారం నాడు హుజూరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం చైర్మెన్ గా రోంటాల సుహాసిని,వైస్ చైర్మన్ గా గూడూరి అంజలి ఎన్నికున్నారు.అనంతరం జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,ప్రణవ్ తో ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.గెలిచిన సభ్యులను ఘనంగా సన్మానించారు ఎమ్మెల్యే నవీన్ యాదవ్,ప్రణవ్.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలకు దగ్గరై ఇటీవల జరిగిన అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసిందని,ఇకపై హుజురాబాద్ లో ఏ ఎన్నిక జరిగినా ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని వారు అన్నారు.గెలిచిన కౌన్సిలర్లు మీ సేవలో ఉంటారని ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ చేస్తామని,సంక్షేమం,అభివృద్ధి మా ప్రధాన ధ్యేయమని అప్పుడు ఎన్నికల్లో చెప్పినట్టు నిధులు తీసుకొొచ్చి మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ,బీఆర్ఎస్ ఒక్కటైనా కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆపలేకపోయారని,ఇప్పుడు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సొంతంగానే జెండా ఎగరవేసినట్టు,వచ్చే ఎంపిటిసి,జడ్పీటీసీ ఎన్నికల్లో ఇదే విజయం పునరావృతం అవుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఇంతటి మెజారిటీ అందించిన హుజూరాబాద్ ప్రజలకు అటు జమ్మికుంట ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు నవీన్ యాదవ్,ప్రణవ్.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కాంగ్రెస్ శ్రేణులు భారీగా హాజరయ్యారు.

## మంచిర్యాల మేయర్గా ధరణి మధుకర్ డిప్యూటీగా సల్ల రమ్య




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ చరిత్రలో తొలి మేయర్ గా 32వ డివిజన్ కార్పొరేటర్ ధరణి మధుకర్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మధు పేరును తూముల నరేష్ ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.డిప్యూటీ మేయర్ పదవిని 54వ డివిజన్ కార్పొరేటర్ సల్ల రమ్య దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల శాసన సభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు.మిగత కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిచి వారు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com